RNI NO : TEL TEL2023/46567

# అక్షర వేదం

తెలుగు దిన పత్రిక

ప్రతి అక్షరం ప్రజల పక్షం

www.aksharavedam.com

**విలేకరులు కావలెను**

తెలంగాణ ప్రాంతం అన్ని జిల్లాల నుండి స్టాఫ్ రిపోర్టర్లు, జిల్లా ఇంచార్జిలు, మండల రిపోర్టర్లు అర్జెంటుగా కావలెను అనుభవం ఉన్నా లేకున్నా తీసుకోబడును.

చీఫ్ ఎడిటర్: పందిల్ల రవీందర్ (9030653934)
ఎడిటర్ : పొన్నం ప్రసాద్ గౌడ్ (9666992524)

కరీంనగర్ సంపుటి : 03 సంచిక - 158 పేజీలు - 08 వెల - 02/- గురువారం 01 మే 2025

## జనాభా లెక్కలతోనే
# కులగణన

- కేంద్ర కేబినేట్ కీలక నిర్ణయం
- సరిహద్దు ఉద్రిక్తతలో పాటు పలు అంశాలపై చర్చ - వివరాలు వెల్లడించిన మంత్రి అశ్వినీ వైష్ణవ్
- పలు రాష్ట్రాల్లో సర్వే అస్పష్టతగా ఉందని వ్యాఖ్య



**అక్షర వేదం/న్యూఢిల్లీ,ఏప్రిల్ 30:** దేశంలో కులగణనకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వచ్చే జనాభా లెక్కలతో పాటు కులగణన చేపట్టాలని నిర్ణయించింది. జనాభా లెక్కల్లోనే కులగణను చేర్చుతామని కేంద్రం ప్రకటించింది. కులగణన పేరుతో కాంగ్రెస్ సర్వే చేయించి ఒదని, ఆయా రాష్ట్రాల్‌లో చేపడుతున్న సర్వేల్లో పారదర్శకత లేదని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. నేడు కేంద్ర కేబినెట్‌లో తీసుకున్న నిర్ణయాలకు సంబంధించిన వివరాలను మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. రాజకీయ వ్యవహారాల కేబినెట్ కమిటీనిసూపర్ కేబినెట్‌గా వ్యవహరిస్తారు. బుధవారం జరిగిన భేటీలో కులగణనకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకున్నట్లు కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. కులగణన అంశం కేంద్రం పరిధిలోకి వస్తున్నప్పటికీ.. కొన్ని రాష్ట్రాలు మాత్రం సర్వేల పేరుతో వాటిని నిర్వహించాయన్నారు. ముఖ్యంగా విపక్షాలు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో రాజకీయ కారణాల వల్ల వాటిని చేపట్టారని విమర్శించారు. ఇందులో పారదర్శకత లేదన్నారు.

వివరాలు 2లో

## సిఎస్‌గా రామకృష్ణారావు బాధ్యతలు స్వీకరణ

- అభినందనలు తెలిపిన మాజీ సిఎస్ శాంతికుమారి



## తెలంగాణ టెన్త్ ఫలితాలు విడుదల

- 92.78 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత
- ఫలితాల్లో 94.26 శాతంతో బాలికల పైచేయి
- మహబూబాబాద్ ఫస్ట్..వికారాబాద్ లాస్ట్
- ఫలితాలు విడుదల చేసిన సిఎం రేవంత్

**అక్షర వేదం/హైదరాబాద్,ఏప్రిల్30:** తెలంగాణలో పదో తరగతి ఫలితాలు విడుదలయ్యాయి. టెన్త్ ఫలితాలను ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి బుధవారం రవీంద్రభారతిలో విడుదల చేశారు. 92.78 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. గతేడాది కంటే 1.47 శాతం అధికంగా విద్యార్థులు ఉత్తీర్ణత

వివరాలు 2లో

## సింహాచలం ఘటనపై రాష్ట్రపతి, ప్రధాని దిగ్భ్రాంతి

- మృతులు కుటుంబాలకు సానుభూతి
- 2లక్షల పరిహారం ప్రకటించిన ప్రధాని మోడీ
- ఘటన విచారకరమన్న కిషన్‌రెడ్డి, సిఎం రేవంత్



**అక్షర వేదం/న్యూఢిల్లీ, ఏప్రిల్ 30:** సింహా చలం అప్పన్న చందనోత్సవం సందర్భంగా గోడ కూలిన ఘటనపై రాష్ట్రపతి ద్రౌది ముర్ము, ప్రధానమంత్రి నరేంద్రమోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అనుకోని ఘటనలో ఏడుగురు మృత్యువాత పడడంపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మృతులకు సంతాపం తెలుపుతూ వారికుంబాలకు సానుభూతి ప్రకటించారు.. ప్రాణనష్టం జరగడం చాలా బాధాకరమని, మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సంతాపం తెలియజేశారు. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నామని అన్నారు. మృతుల కుటుంబాలకు ప్రధాని మోడీ రూ. 2 లక్షల పరిహారం ప్రకటించారు. అలాగే గాయ పడిన వారికి రూ. 50,000 అందజేస్తామని ప్రధాని మోదీ వెల్లడించారు. సింహాచలం ఆల య ప్రాంగణంలో గోడ కూలి..

వివరాలు 2లో

## సింగిల్ బెంచ్ ఉత్తర్వులు రద్దు చేయం

- టిజిపిఎస్సీ పిటిషన్‌పై హైకోర్టు స్పష్టీకరణ



**అక్షర వేదం/హైదరాబాద్,ఏప్రిల్30:** తెలంగాణలో గ్రూప్-1 నియామకాలను తాత్కాలికంగా నిలిపి వేయాలంటూ దాఖలైన పిటిషన్లపై హైకోర్టులో బుధవారం

వివరాలు 2లో

## తెలంగాణ ఇస్తే పదేళ్లు
# దోపిడీ చేశావ్

- మల్లీ మమ్మేలనే విలన్ అంటావా
- ఏం చేస్తున్ఆమో..చేస్తలేమో సభకు వస్తే కదా తెలిసేది
- కెసిఆర్ విమర్శలను తిప్పికొట్టిన సిఎం రేవంత్



**అక్షర వేదం/హైదరాబాద్,ఏప్రిల్30:** భారాస రజతోత్సవ సభకు తాము సంపూర్ణంగా సహకరించినట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. గతంలో బిఆర్ఎస్ ఇలా ఎప్పుడూ చేయ లేదన్నారు. రవీంద్ర భారతిలో నిర్వహించిన బసవే శ్వర 892 జయంతి వేడుకల్లో పాల్గొని ప్రసంగించారు. పదో తరగతి పరీక్ష ఫలితాలను విడు దల చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఇటీవల భారాస రజతోత్సవ వేడుకల్లో మాజీ సీఎం కేసీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై చేసిన విమర్శలపై

వివరాలు 2లో

## బసవేశ్వరుడి జయంతిలో సీఎం చిల్లర రాజకీయాలు..

- రేవంత్ రెడ్డిపై మండిపడ్డ హరీశ్‌రావు



**అక్షర వేదం/హైదరాబాద్,ఏప్రిల్30:** సీఎం రేవంత్ రెడ్డి ఎంత దిగజారాడంటే, బసవేశ్వరుడి జయంతిని కూడా చిల్లర రాజకీయాల కోసం వాడుకున్నాడు అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు మండిపడ్డారు. సమ సమాజ స్థాపన కోసం, జాతి, కుల, మత, లింగ వివక్షలకు వ్యతిరేకంగా పోరాటం చేసిన మహనీయుడు బసవేశ్వరుడు. ఆ మహనీయుడి స్ఫూర్తిని ప్రజలకు చాటాలని, వారి జయంతిని అధికారికంగా నిర్వహించాలని నాడు కేసీఆర్ నిర్ణయించారు. నేడు రవీంద్ర భారతిలో ప్రభుత్వం నిర్వహించిన అధికారిక కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి అడ్డగోలుగా రాజకీయాలు మాట్లాడిండు అని హరీశ్‌రావు నిప్పులు చెరిగారు.పదో తరగతి

వివరాలు 2లో

## డిగ్రీలు వస్తున్నా.. స్కిల్స్ ఉండడం లేదు

- అందుకే స్కిల్ వర్సిటీ ఏర్పాటు చేస్తున్నాం
- న్యాక్ కార్యక్రమలో మంత్రి కోమటిరెడ్డి



**అక్షర వేదం/హైదరాబాద్,ఏప్రిల్30:** ప్రస్తుత పోటీ ప్రపంచంలో కష్టపడి చదివి డిగ్రీ తీసుకొని బయటకు వచ్చిన యువతకు స్కిల్స్ ఉండటం లేదని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ఆవేదన చెందారు. యువతలో స్కిల్స్ పెంచేందుకు తమ ప్రభుత్వం ప్రాధాన్యత నిస్తుందని అందు కోసమే స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేశామని అన్నారు. నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్రక్షన్ న్యాక్ లోబుదవారం వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు కోమటి రెడ్డి ముఖ్య అథిదిగా హాజరయ్యారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌ను, సోలార్ రూఫ్ టాప్, స్పేస్ అకాడమీ డబ్బింగ్ స్టూడియో ను, సి ఎస్ ఆర్ కింద ఐసీఐసీఐ బ్యాంక్ ఏర్పాటు చేసిన 100 కె వి సోలార్ ప్లాంట్‌ను మంత్రి ప్రారంభించారు.

వివరాలు 2లో

## ఆర్టీసీలో సమ్మె సరికాదు.. ఇప్పుడా పరిస్థితి లేదు

- సమస్యలపై కలిసి చర్చించుకుందాం
- రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి





## కులగణనపై తెలంగాణ మాట చెల్లింది

- కేంద్ర నిర్ణయంతో రాహుల్ విజన్ సాకారం
- కేంద్రానికి సిఎం రేవంత్ కృతజ్ఞతలు

## సింహాచలం ఘటనపై రాష్ట్రపతి, ప్రధాని దిగ్భ్రాంతి

(మొదటి పేజీ తరువాయి)

పలువురు మృతిచెందిన ఘటనపై పార్లమెంట్ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పందించారు. పలువురు మృతి చెందడం తనను తీవ్ర దిగ్భ్రాంతికిగురిచేసిందని, మృతుల కుటుం బాలకు తన ప్రగాఢ సంతాపం తెలియజేసినట్లు సోషల్ మీడియా ట్విట్టర్ వేదికగా ఆయన పేర్కొన్నారు. సింహాచలం ఆలయ ప్రాంగణంలో గోడ కూలిన ఘటనలో పలువురు మృతి చెందిన ఘటన తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. పవిత్రమైన అక్షయతృతీయ భారీ సంఖ్యలో భక్తులు రావడం, ఈ సందర్భంలో గోడ కూలి ప్రాణనష్టం జరగడం విచారకరమని అన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నానని, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నానని కిషన్ రెడ్డి అన్నారు. ఘటనపై సిఎం రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఇదో దురదృష్టకర ఘటన అన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢసానుభూతి తెలియచేశారు.

## సిఎస్‌గా రామకృష్ణారావు బాధ్యతలు స్వీకరణ

**- అభినందనలు తెలిపిన మాజీ సిఎస్ శాంతికుమారి**



**అక్షర వేదం/హైదరాబాద్,ఏప్రిల్30:** రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా కె. రామకృష్ణారావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుత సిఎస్ శాంతి కుమారి పదవీవిరమణ చేయడంతో.. రామకృష్ణారావును ప్రభుత్వం నూతన సిఎస్ గా నియమించింది. రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి రామకృష్ణారావు ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. వచ్చే ఆగస్టులో ఆయన పదవీ విరమణ చేయనున్నారు. ఆయన తన సర్వీసులో నల్లగొండ జాయింట్ కలెక్టర్‌గా, గుంటూరు జిల్లా కలెక్టర్‌గా, సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ డైరెక్టర్ జనరల్‌గా, 2016 నుంచి ప్రణాళిక శాఖ ముఖ్యకార్యదర్శిగా పనిచేశారు. 2021 నుంచి ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్న కుడ్లిగి రామకృష్ణారావు బుధవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ సిఎస్ శాంతికుమారితో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు. కొత్త సిఎస్‌కు ఆమె అభినందనలు తెలిపారు.

## సింగిల్ బెంచ్ ఉత్తర్వులు రద్దు చేయం

(మొదటి పేజీ తరువాయి)

విచారణ జరిగింది. గ్రూప్ 1 వ్యవహారంపై టీజీపీఎస్సీ అప్పీల్‌పై హైకోర్టు డివిజన్ బెంచ్ విచారించింది. సింగిల్ బెంచ్ ఇచ్చిన ఉత్తర్వులును రద్దు చేయాలంటూ టీజీపీఎస్సీ పిటిషన్ దాఖలు చేయగా.. అందుకు సీజే ధర్మాసనం నిరాకరించింది. సింగిల్ బెంచ్‌లో విచారణ దృష్ట్యా జోక్యం చేసుకోలేమని సీజే ధర్మాసనం స్పష్టం చేసింది. అనంతరం విచారణను గురువారానికి వాయిదా వేసింది. గ్రూప్ 1 మెయిన్స్ మూల్యాంకనంలో అక్రమాలు జరిగాయని కొందరు అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. మెయిన్స్ పరీక్షల మూల్యాంకనం సరిగా చేయలేదని, పరీక్ష కేంద్రాల కేటాయింపులోనూ నిబంధనలు పాటించలేదని పిటిషనర్లు ఆరోపించారు. దీనిపై ఇటీ-వల విచారణ చేపట్టిన జస్టిస్ నామవరపు రాజేశ్వరరావు ధర్మాసనం.. నియామకాలు తాత్కాలికంగా నిలిపివేయాలని మధ్యంతర ఉత్త ర్వులు ఇచ్చింది. ధ్రువపత్రాల పరిశీలన చేసుకునేందుకు మాత్రం అవకాశం కల్పించింది. అయితే, ఉత్తర్వులను సవా ల్ చేస్తూ టీజీపీఎస్సీ సీజే ధర్మాసనంలో పిటిషన్ దాఖలు చేసింది.

## ఎక్స్‌ప్లోజివ్ ఘటనలో కోటి పరిహారం

**- కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇస్తామన్న కంపెనీ**

**అక్షర వేదం/హైదరాబాద్,ఏప్రిల్30:** యాదాద్రి భువనగిరి జిల్లాలో నిన్న జరిగిన భారీ పేలుడు ఘటనలో ముగ్గురు కార్మికులు ప్రాణాలు కోల్పోవడం విషాదం రేపింది. దీంతో మృతుల కుటుంబాలకు ప్రీమియర్ ఎక్స్‌ప్లోజివ్ కంపెనీ పరిహారం ప్రకటించింది. మృతుల కుటుంబాలకు రూ.కోటి చొప్పున పరిహారంగా ఇవ్వనున్నట్లు వెల్లడించింది. అలాగే, బాధిత కుటుంబంలో ఒకరికి కంపెనీలో శాశ్వత ఉద్యోగం ఇస్తామని హామీ ఇచ్చింది. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం, వేతనంతో కూడిన సెలవులు ఇచ్చేలా కంపెనీ అంగీకరించింది. యాదాద్రి జిల్లాలోని మోటకొండూరు మండలం కాటేపల్లిలో ప్రీమియర్ ఎక్స్‌ప్లోజివ్స్ లోని 18ఏ బ్లాక్ భవనంలో మంగళవారం సాయంత్రం భారీ పేలుడు సంభవించిన విషయం తెలిసిందే. ఈ పేలుడు ధాటికి భవనం కుప్పకూలి పోయింది. క్వారీల్లో వినియోగించే బాంబుల ముడిసరకును ఈ పరిశ్రమలో తయారు చేస్తారు. ఘటన సమయంలో భవనంలో మొత్తం తొమ్మిది మంది కార్మికులు ఉండగా.. ముగ్గురు కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. క్షతగాత్రులు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.

## జనాభా లెక్కలతోనే కులగణన

(మొదటి పేజీ తరువాయి)

కేవలం రాజకీయకారణాలతో చేసినందున స్పష్టత లేదన్నారు. అందుకే తదుపరి దేశవ్యాప్తంగా చేపట్టే జనాభా లెక్కల ప్రక్రియలో కులగణనను చేర్చి పారదర్శకంగా చేపట్టాలన్నదే మోదీ ప్రభుత్వ సంకల్పమని చెప్పారు. దేశ రక్షణకు సంబంధించి ముఖ్యంగా దృష్టిపెట్టిన కేంద్ర మంత్రివర్గం ఈ అంశంతో పాటు, దేశ వ్యాప్తంగా, వివిధ రాష్ట్రాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు సంబంధించి కూడా నిర్ణయాలు తీసుకుంది. ఈ నిర్ణయాలను కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. జనాభా లెక్కల్లో భాగంగా కులగణన కూడా చేస్తామని కేంద్రం పేర్కొంది. పారదర్శకంగా కుల గణన జరగాలని కేంద్రం భావిస్తోంది. ఇందు కోసం సర్వేలపై ఆధారపడకుండా జనాభాలెక్కలలోనే ఈ విషయం నిర్ధారణ చేసుకుంటే సామాజిక సమతుల్యతకు ఆస్కారం లభిస్తుందని కేంద్రం నిర్ణయానికి వచ్చింది. వివిధ రాష్ట్రాల్లోని కాంగ్రెస్ సర్కార్లు తీసుకొచ్చే సర్వేలు చాలా లోపభూయిష్టంగా ఉన్నాయని, దీని వల్ల సమాజ శ్రేయస్సు దెబ్బతినే అవకాశం ఉందని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ అన్నారు. అందుకే తదుపరి జనాభా లెక్కల్లో కుల సర్వేను కూడా చేర్చాలని కేబినెట్ తీసుకున్న నిర్ణయం చారిత్రకమని అశ్విని వైష్ణవ్ అన్నారు. ఏప్రిల్ 2020లోనే జనాభా లెక్కలు చేపట్టాల్సి ఉన్నప్పటికీ.. కొవిడ్ కారణంగా వాయిదా పడిన విషయం తెలిసింది. భారత్-పాకిస్థాన్ సరిహద్దులో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న వేళ.. గత రెండు రోజులుగా దిల్లీలో కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. మంగళవారం ప్రధాని మోదీ నేతృత్వంలో రక్షణమంత్రి, జాతీయ భద్రతా సలహాదారు, చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్, త్రివిధ దళాధిపతులతో సమావేశం జరిగింది. ఇదే క్రమంలో బుధవారం భద్రతపై కేబినెట్ కమిటీ, అనంతరం రాజకీయ వ్యవహారాల కేబినెట్ కమిటీ భేటీ జరిగింది.

## తెలంగాణ టెన్త్ ఫలితాలు విడుదల

(మొదటి పేజీ తరువాయి)

సాధించారు. మార్చి 21 నుంచి ఏప్రిల్ 4 వరకు రాష్ట్ర వ్యాప్తంగా పదో తరగతి పరీక్షలు జరిగిన పది పరీక్షలకు దాదాపు 5 లక్షల మందికి పైగా విద్యార్థులు హాజరయ్యారు. రవీంద్రభారతిలో నిర్వహించిన కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పలువురు మంత్రులతో కలిసి సీఎం విడుదల చేశారు. ఫలితాల్లో 92.78 శాతం ఉత్తీర్ణత నమోదైంది. గతేడాది కంటే ఈసారి 1.47 శాతం అధికంగా ఉత్తీర్ణత నమోదైనట్లు అధికారులు తెలిపారు. ఈ ఫలితాల్లోనూ బాలికలే పైచేయి సాధించారు. 94.26 శాతం మంది బాలికలు ఉత్తీర్ణత కాగా.. 91.32 శాతం మంది బాలురు పాసయ్యారు. అత్యధికంగా గురుకుల పాఠశాలల్లో 98.7 శాతం ఉత్తీర్ణత నమోదు కాగా.. ప్రైవేటు- పాఠశాలల్లో 94.21 శాతం విద్యార్థులు పాసయ్యారు. ఈసారి సబ్జెక్టుల వారీగా మార్కులు, గ్రేడ్లను ఎస్ఎస్‌సీ బోర్డు ఇచ్చింది.పదో తరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు జూన్ 3 నుంచి 13వ తేదీ వరకు జరగనున్నాయి. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30గంటల వరకు జరుగుతాయని ఎస్ఎస్‌సీ బోర్డు ప్రకటించింది. ఫీజు చెల్లింపునకు తుది గడువు మే 16గా నిర్ణయించారు. రీకౌంటింగ్, రీ వెరిఫికేషన్‌కు మే 15వరకు అవకాశం కల్పించారు. ఇందుకోసం సబ్జెక్టుకు రూ.500 చొప్పున చెల్లించి రీకౌంటింగ్‌కు దరఖాస్తు చేసుకోవచ్చు. సబ్జెక్టుకు రూ.వెయ్యి చొప్పున చెల్లించి రీవెరిఫికేషన్‌కు దరఖాస్తుకు అవకాశం కల్పించారు. ఈ ఏడాది రెండు ప్రైవేటు- పాఠశాలల్లో ఒక్క విద్యార్థి కూడా పాస్ కాలేదు. ఈ ఫలితాల్లో మహబూబాబాద్ జిల్లాలో అత్యధికంగా 99.29శాతం ఉత్తీర్ణత నమోదు కాగా.. వికారాబాద్‌లో అతి తక్కువగా 73.97శాతం ఉత్తీర్ణత నమోదైంది. పదో తరగతిలో ఈసారి కొత్తగా సబ్జెక్టుల వారీగా మార్కులతో పాటు గ్రేడింగ్ కూడా ఇచ్చారు. ఈ విధనంగా మార్కుల మెమోలు జారీ చేయనున్నారు. మార్కుల మెమోలపైనా సబ్జెక్టుల వారీగా రాత పరీక్షలు, ఇంటర్నల్ పరీక్షల మార్కులు, మొత్తం మార్కులు, గ్రేడ్ పొందుపరిచారు విద్యార్థి పాసయ్యారా..? ఫెయిల్ అయ్యారా...? అనేది మాత్రమే ఫలితాలలో కనిపిస్తుంది. ఇంకా బోధనేతర కార్యక్రమాల (కో కరిక్యులర్ యాక్టివిటీ-స్)లో విద్యార్థులకు గ్రేడ్లు ఇస్తారు. ప్రస్తుతం సిబిఎస్ఇలో సబ్జెక్టులవారీగా మార్కులు, గ్రేడ్లను ముద్రిస్తున్నారు. వాల్యూ ఎడ్యుకేషన్ అండ్ లైఫ్ ఎడ్యుకేషన్, వర్క్ అండ్ కంప్యూటర్ ఎడ్యుకేషన్, ఆర్ట్ అండ్ కల్చరల్ ఎడ్యుకేషన్, ఫిజికల్ అండ్ హెల్త్ ఎడ్యుకేషన్ అనే నాలుగు కో కరిక్యులర్ యాక్టివిటీ-స్‌కు సంబంధించిన గ్రేడ్లు కూడా ముద్రించారు.

## బసవేశ్వరుడి జయంతిలో సీఎం చిల్లర రాజకీయాలు..

(మొదటి పేజీ తరువాయి)

ఫలితాల విడుదలను కూడా తన రాజకీయ అవసరానికి వాడుకున్నడు. పది గంటలకు విడుదల చేయాల్సిన ఫలితాలను, రెండు సార్లు సమయం మార్చి చివరకు రెండున్నరకు విడుదల చేసిండు. ఫలితాల కోసం ఎదురు చూసే పిల్లల జీవితాలతో వారం రోజులుగా తేదీలు మార్చి, టైమింగ్స్ మార్చి ఆడుకున్నరు. విద్యార్థులను ముందు పెట్టుకొని నీచంగ మాట్లాడి ముఖ్య మంత్రి స్థాయిని, హోదాను దిగజార్చిండు. అచ్చోసిన ఆంబోతు అంటడు, సమాధి అంటడు కనీసం సోయి లేకుండా మాట్లాడిండు. ఇదేనా విద్యార్థులకు నువ్వు చెప్పేది రేవంత్ రెడ్డి, నువ్వా విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఇచ్చేది. రవీంద్రభారతిలో రాజకీయాలు మాట్లాడి దాని గౌరవాన్ని తగ్గించావు అని సీఎంపై హరీశ్‌రావు ధ్వజమెత్తారు.విద్యార్థుల మెదళ్లలో విషం నింపుతున్న ముఖ్యమంత్రి ఎక్కడా ఉండడు.. రజతోత్సవ సభను చూసినప్పటి నుంచి రేవంత్‌కు నిద్ర పట్టడం లేదు కళ్లలో, కడుపులో మాత్రమే కాదు నిలువెల్లా విషం నింపుకున్నడు. కడుపులో పెట్టుకున్న విషాన్ని, ఆపుకోలేక ఈరోజు బయట కక్కిండు. కేసీఆర్ గురించి అవే చిల్లర మాటలు మాట్లాడి, కుక్క తోక వంకరే అని మరోసారి రుజువు చేసిండు రేవంత్ రెడ్డి. కేసీఆర్ అన్నట్లు కాంగ్రెస్ ముమ్మాటికీ తెలంగాణకు విలనే. తెలంగాణను కాంగ్రెస్ పార్టీ ఇవ్వలేదు, ఉద్యమం చేసి, రాష్ట్రం ఇచ్చే అనివార్య పరిస్థితిని నాటి కాంగ్రెస్ ప్రభుత్వానికి కల్పించిండు కేసీఆర్. కేంద్రం మెడలు వంచి సాధించిండు కేసీఆర్. అది ఇచ్చినోళ్ల గొప్పతనమా, సాధించినోళ్ల గొప్పతనమా? అని హరీశ్‌రావు సీఎంను ప్రశ్నించారు.

## డిగ్రీలు వస్తున్నా...స్కిల్స్ ఉండడం లేదు

(మొదటి పేజీ తరువాయి)

సినిమా కోర్సులు నేర్చుకున్న 22 మంది బ్యాచ్ కు ఆయన సర్టిఫికెట్ లు అందచేశారు. ఈ సందర్భంగా కోమటి రెడ్డి మాట్లాడుతూ దేశంలో నిరుద్యోగమే పెద్ద సమస్యగా మారిందని, ఉద్యోగాలు లేక యువత మాదక ద్రవ్యాలకు బానిస అవుతుందని అన్నారు. నిరుద్యోగ సమస్యను ఎదుర్కొనేందుకు యువతకు వివిధ రంగాలలో స్కిల్ యూనివర్సిటీ- శిక్షణ ఇస్తుందన్నారు. స్కిల్ డెవలప్మెంట్ కి సీఎం ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. మహిళలకు ఇళ్ళ నిర్మాణంలో మెస్త్రి ట్రైనింగ్ ఇచ్చి ఇందిరమ్మ ఇళ్ళ స్కీమ్ కింద చేపట్టే నిర్మాణాలు వారితోని చేయిస్తున్నామని కోమటిరెడ్డి అన్నారు. సినిమా టెక్నీషియన్ కు న్యాక్ లో శిక్షణ ఇస్తామని ఈ విషయంలో త్వరలో దిల్ రాజు , సినిమా వాళ్ళ తో సమావేశం ఏర్పాటు చేస్తున్నారన్నారు. నల్గొండ లో స్కిల్ -ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు- చేశామని ప్రతి ఏటా 10 వేల మందికి -ట్రైనింగ్ ఇస్తూ 100 శాతం జాబ్ ప్లేస్ మెంట్ కల్పిస్తున్నామని మంత్రి తెలిపారు. న్యాక్ ఎండి ఆర్ అండ్ బి స్పెషల్ సెక్రటరీ హరిచందన మాట్లాడుతూ స్కిల్ -ట్రైనింగ్ అనేది డిగ్రీ కాదని ఇది ఒక కోర్స్ అనే విషయం గమనించాలని నిత్యం స్కిల్స్ నేర్చుకుంటూ ఉండాలని అన్నారు. గత ఏడాది లో వివిధ కోర్స్ లో 25 వేల మందికి ట్రైనింగ్ ఇచ్చామని ఈ సంఖ్య ను రానున్న రోజుల్లో పెంచు తమని హరిచందన అన్నారు. ఇందులో 99 శాతం మందికి పెద్ద కంపెనీలు ఉద్యోగాలు ఇచ్చాయని తెలిపారు. రాష్ట్రంలో 10 ఉమ్మడి జిల్లా లో న్యాక్ రీజనల్ కేంద్రాలు కూడా ఏర్పాటు- చేశామన్నారు. ఇతర రాష్ట్రాలు, దేశాల కు చెందిన వాళు ్ళ న్యాక్ లో శిక్షణ తీసుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో ఐసీఐసీఐ బ్యాక్ అధికారులు పాల్గొన్నారు.

## ఆర్టీసీలో సమ్మె సరికాదు..ఇప్పుడా పరిస్థితి లేదు

- సమస్యలపై కలిసి చర్చించుకుందాం
- రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి



**అక్షర వేదం/హైదరాబాద్,ఏప్రిల్30:** ఆర్టీసీ సమ్మె నోటిసుపై స్పందించిన రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆర్టీసీ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని సమ్మె నిర్ణయంపై పునరాలోచించాలని అన్నారు. మే 7నుంచి తెలంగాణ ఆర్టీసీ సమ్మెకు పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. నష్టాల్లో ఉన్న ఆర్టీసీని లాభాల్లోకి తీసుకొచ్చామని.. ప్రస్తుతం సమ్మె చేయాల్సిన పరిస్థితిలో ఆర్టీసీ లేదని పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆర్టీసీ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సానుకూలంగా ఉందని స్పష్టం చేశారు. ఆర్టీసీ కార్మికుల పోరాటం వల్లే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని.. ఆర్టీసీ కార్మికుల సంక్షేమం, ప్రయాణికుల సౌకర్యం, ఆర్టీసీ పరిరక్షణ అంశాలపై కట్టుబడి ఉన్నామని అన్నారు. గత పదేళ్ళలో ఆర్టీసీలో పెండింగ్ పీఎఫ్ బకాయిలను తగ్గించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు చేపట్టిందని అన్నారు. సమ్మెపై ఇప్పటివరకు శాఖ మంత్రిగా తనను ఎవరూ కలవలేదని.. డైరెక్ట్ గా లేబర్ కమిషన్ ను కలిసి నోటీ-స్ అందజేశారని అన్నారు. ఉద్యమకారుడిగా తనకు ఆర్టీసీతో ప్రత్యేక అనుబంధం ఉందని.. ఆర్టీసీ కార్మికులతో సమాలోచనలు చేసేందుకు సిద్ధంగా ఉన్నానని అన్నారు పొన్నం ప్రభాకర్. సమ్మెకు పోవడం వల్ల ఇబ్బందులు వస్తాయని...ఆర్టీసీ రెండు ప్రధాన అంశాలు ముఖ్యమంత్రి నోటీసులో ఉన్నాయని.. వాటిని కూర్చొని మాట్లాడుకుంటామని అన్నారు.

## తెలంగాణ ఇస్తే పదేళ్లు దోపిడీ చేశావ్

(మొదటి పేజీ తరువాయి)

సీఎం దీటుగా స్పందించారు. ప్రతిపక్ష హోదా ఇచ్చిన ప్రజల వద్దకు ఎందుకు వెళ్లట్లేదని ప్రశ్నించారు. గత ప్రభుత్వ పథకాలు నిలిపివేసినట్లు కేసీఆర్ చెబుతున్నారు. రైతుబంధు, రైతు రుణమాఫీ, ప్రజాపాలన ఆగిందా? అని ప్రశ్నించారు. తెలంగాణ ఇచ్చినందుకు కాంగ్రెస్ విలన్ అయిందా? అని మండిపడ్డారు. విప్లవకారుడు అంటే తుపాకీ పట్టుకోవాల్సిన అవసరం లేదని, విప్లవాత్మక మార్పు తెచ్చే ఎవరైనా విప్లవకారుడని ఆయన అన్నారు. రాహుల్ గాంధీ పై బసవేశ్వరుడు ప్రభావం ఎక్కువని సీఎం అన్నారు. ప్రభుత్వ తప్పిదాలు సరిదిద్దేలా ప్రతిపక్ష వ్యవస్థ ఏర్పాటు- చేసుకున్నామని అలాగే, ప్రజల అభివృద్ధి జీవన ప్రమాణాలు పెంచేలా రాజ్యాంగం ఏర్పాటు చేసుకున్నట్లు- ఆయన తెలిపారు. శాసన సభలో సభ నాయకుడిగా నేను, మంత్రులం అంతా పాల్గొన్నామని తెలిపారు. అయితే, నిన్నగాక మొన్న ఒకాయన వరంగల్ లో సభ పెట్టిండని, అయితే మాకేం అభ్యంతరం లేదన్నారు. ఇక సభకు ఎన్ని వందల బస్సులు అడిగితే అన్ని ఇవ్వండి అని మంత్రి పొన్నంకి చెప్పానని, అధికార పక్షమే కాదు.. ప్రతిపక్ష పార్టీ కూడా ఉండాలని అందుకు సహకరించామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. అయితే, సభలో ప్రజల సమస్యలు ఏదైనా ప్రస్తావించారా..? మా లోపాలు చెప్పినవా..? మంచిని అభినందించావా..? అని ప్రశ్నించారు. ప్రభుత్వం నుండి జీత భత్యాలు తీసుకుంటు-న్నారు.. ఏ చట్టంలో ఉన్నది, జీతాలు తీసుకుని పని చేయడం అని అంటూనే.. అన్ని వసతులు అనుభవిస్తూ, ప్రతిపక్ష పాత్ర పోషించకపోతే ఎలా అంటూ మండి పడ్డారు. అసెంబ్లీకి తాను రాను.. పిల్లల్ని పంపిస్తా అంటాడని సీఎం పేర్కొన్నారు. అయితే, మీరెందుకు మరి ప్రతిపక్ష నాయకుడిగా ఉండటం..? మీకు ఎక్కడిది మమ్మల్ని అడిగే హక్కు.. ప్రతిపక్ష హోదా నీకు ఎందుకు? ఫార్మ్ హౌస్ లో పడుకుని ఏం సందేశం ఇస్తున్నారు? అధికారంలో ఉంటే చెలాయిస్తాం.. లేదంటే అసెంబ్లీకే రాను అంటే ఎట్లా? మేము ఇచ్చినవి అగినయి అంటున్నావు.. ఏమి అగినయని సీఎం ప్రశ్నించారు .మీరు సభకు రారు... కాబట్టి మేం ఏం చేస్తున్నామో ఎట్లా తెలుస్తుంది? మీరు ఏ మత్తులో జోగుతున్నారో తెలియదు.. విద్వేష పూరిత ప్రసంగం చేసి.. ప్రజల మధ్య చిచ్చు పెడుతున్నారాని సీఎం ఆగ్ర హించారు. పదేళ్లు మేమే అధికారంలో ఉంటాము.. అదే పదేళ్లు ఫార్మ్ హౌస్ లోనే ఉంటావు.. తర్వాత నీ చరిత్ర ఫార్మ్ హౌస్ లోనే పరిసమాప్తం అంటూ ఎద్దేవా చేసారు. మీ కుటుంబం పదేళ్లు దోచు కోలేదా..? దేని మీద చర్చ చేద్దామో చెప్పు, సభ పెడదాం రా.. ప్రతిపక్ష నాయకుడిగా నిర్ణయాల్లో తప్పులు ఉంటే చెప్పండి సరిదిద్దుకుంటామని మాట్లాడారు. అలాగే విషం చిమ్మే మాటలు వద్దు, ఆయన మాటల్లో, కండ్లల్లో విషం.. విచక్షణ ఉండాలి కదా... ఏం మాట్లాడుతున్నామో అని అన్నారు. మేము తెలంగాణ ఇస్తే.. పదేళ్లు దోచుకుని మమల్ని విలన్ అంటున్నావని ఫైర్ అయ్యారు. ప్రజలు అనాలి మీరు తెలంగాణ ఇస్తే. ఆయన ఆగం చేశారని మమ్మల్ని అనాలి, నువ్వు కాదని సీఎం అన్నారు.

## కులగణనపై తెలంగాణ మాట చెల్లింది

- కేంద్ర నిర్ణయంతో రాహుల్ విజన్ సాకారం
- కేంద్రానికి సిఎం రేవంత్ కృతజ్ఞతలు



**అక్షర వేదం/హైదరాబాద్,ఏప్రిల్30:** కుల గణన చేపట్టాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అభినందించారు. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర క్యాబినెట్‌కు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. కేంద్రం నిర్ణయంతో రాహుల్ గాంధీ విజన్ సాకారం కాబోతోందని పేర్కొన్నారు. రాహుల్ విపక్షంలో ఉండి కూడా కేంద్ర విధానాన్ని ప్రభావితం చేశారు. దేశంలో కులగణన చేపట్టిన తొలి రాష్ట్రం తెలంగాణే. రాహుల్ విజన్‌తో రాష్ట్రంలో కులగనణ చేపట్టాం. కులగణన కోసం కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా పోరాడింది. రాష్ట్ర కాంగ్రెస్ నేతలు దిల్లీలోనూ ఆందోళన చేశారు. తెలంగాణ చేసింది.. దేశం అనుసరిస్తోందని మరోసారి రుజువైందని అన్నారు.కులగణనపై కేంద్రం తీసుకున్న నిర్ణయం పై తాజాగా స్పందించారు. ఇందులో భాగంగా దేశవ్యాప్తంగా కులగలను చేయాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారని, భారత్ జోడో యాత్రలో చెప్పిన మాట ప్రకారం కులగణన చేసిన మొదటి రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. 42 శాతం రిజర్వేషన్ అమలు కోసం అసెంబ్లీ తీర్మానం చేశామని, ప్రతిపక్షంలో ఉన్న రాహుల్ గాంధీ విజన్ అమలులోకి వచ్చిందని ఈ సందర్భంగా తెలిపారు. తెలంగాణ నిర్ణయాన్ని దేశం అమలు చేస్తున్నందుకు గర్వంగా ఉందని, కులగణన చేయాలని కేంద్ర నిర్ణయించడానికి స్వాగతిస్తున్నామని ఆయన అన్నారు. ఈ విషయమై సీఎం ప్రధాని మోడీకి, కేంద్ర మంత్రులకు ధన్యవాదాలు తెలిపారు. అలాగే జాతీయ జనగణన లో కుల గణన చేర్చడం తెలంగాణ ప్రభుత్వ విజయం అని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కుల గణన రాష్ట్ర వ్యాప్తంగా అమలు జరిగి చట్టం చేసి 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ చట్టం చేసి పంపింది. కేంద్ర ప్రభుత్వం బీసీ లకు తెలంగాణ లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తూ దేశ వ్యాప్తంగా కుల గణన చేయాలని డిమాండ్ చేశామని పొన్నం తెలిపారు. కులగణన చేసి తెలంగాణ దేశానికి దిక్సూచిగా మారిందని, ఇప్పుడే కేంద్ర ప్రభుత్వ జన గణన ద్వారా జనాభా లెక్కల్లో కుల గణన చేస్తామని ప్రకటించింది. ఇది తెలంగాణ ప్రభుత్వ, ప్రజల విజయమని ఆయన అన్నారు. 1931లో బ్రిటిష్ కాలంలో జాతీయ స్థాయిలో కుల గణన జరిగిందని.., ఇది రాష్ట్ర ప్రభుత్వ విజయం సహకరించిన ముఖ్యమంత్రికి ,ఉప ముఖ్యమంత్రికి సహచర మంత్రులకు, పార్టీకి ధన్యవాదాలు తెలిపారు. ఈ విషయం ఆలస్యమైన చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్న కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలని, రాబోయే జనగణనలో కుల గణన చేస్తామని చెప్పడం బలహీన వర్గాల మంత్రిగా మీకు అభినందనలు కృతజ్ఞతలు అంటూ వ్యాఖ్యానించారు.

## నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించిన డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి



**అక్షర వేదం/వనపర్తి:** వనపర్తి జిల్లా పంచాయతీ రాజ్ ఈ ఈ మల్లయ్య కూతురు వివాహం హైదరాబాద్ నాగోల్ పిఎంఆర్ కన్వెన్షన్ హాల్ లో అంగరంగ వైభవంగా చేశారు. అట్టి వివాహా నికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి హాజరై నికిత , పవనీష్ దేవగన్ లకు శు భాకాంక్షలు తెలిపారు. అక్షింతలు వేసి పిల్లాపాపలతో నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని నూతన వధూవరులను ఆశీర్వదించారు.కార్యక్రమంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేందర్ ప్రసాద్ యాదవ్ , పెబ్బేర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గౌని బుచ్చారెడ్డి, పెద్దమందడి మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెంటన్న యాదవ్, మద్దిగట్ల మాజీ ఎంపీటీసీ సత్య రెడ్డి, బుచ్చిలింగం, బంధుమిత్రులు పాల్గొన్నారు

## నగరంలో ఉత్పత్తి కేంద్రాన్ని ఆవిష్కరించిన ఆజాద్ ఇంజినీరింగ్



**హైదరాబాద్, ఏప్రిల్ 30 (అక్షర వేదం) :** ప్రెసిషన్ ఇంజినీరింగ్ పరికరాల తయారీలో అగ్రగామి అయిన ఆజాద్ ఇంజినీరింగ్ సంస్థ హైదరాబాద్ తునికిబొల్లారంలో సరికొత్త ఉత్పత్తి కేంద్రాన్ని ప్రారంభించినట్లు ఆజాద్ ఇంజినీరింగ్ సీఈఓ, ఛైర్మన్ రాకేష్ చొప్దార్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ జీఈ వెర్నోవా వారి స్టీమ్ పవర్ సర్వీసెస్ బిజినెస్ కోసం ఆజాద్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ అండ్ ఇన్నోవేషన్ సెంటర్‌ను ఏర్పాటు చేయడం ద్వారా ఓ సరికొత్త మైలురాయి అందుకుందని అన్నారు. ఈ కార్యక్రమంలో లీన్ లీడర్ రొడోల్ఫో టోరెస్, సోర్సింగ్ లీడర్ అంకుర్ చందక్, గ్లోబల్ కమోడిటీ లీడర్ మార్టిన్ షేఫర్, సప్లయర్ క్వాలిటీ లీడర్ అఖనా కబాకా, గ్లోబల్ ప్లానింగ్ లీన్ లీడర్ కార్లీ లోరెన్స్ పాల్గొన్నారు.


## ఎస్ఎస్సీలో ఉత్తమ ఫలితాలు సాధించిన ఆక్స్ ఫర్డ్ గ్రామర్ స్కూల్



**హైదరాబాద్, ఏప్రిల్ 30 (అక్షర వేదం) :** బుధవారం విడుదలైన ఎస్ఎస్సీ ఫలితాల్లో ఆక్స్ ఫర్డ్ గ్రామర్ స్కూల్(ఓజీఎస్) విద్యార్థులు 99 శాతం ఉత్తమ ఫలితాలు సాధించినట్లు స్కూల్ వైస్ చైర్ పర్సన్ మణికొండ ప్రార్థన తెలిపారు. జి.సిద్ధార్థ(10 జిపిఎ), 6 మంది విద్యార్థులు 90 శాతం, 25 మంది విద్యార్థులు 80 నుండి 90 శాతం మధ్య గ్రేడ్‌లు సాధించారని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మిఠాయి పంచి పెట్టారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కరస్పాం డెంట్ ప్రభాకర్, హెడ్ మిస్ట్రెస్ ఫహ్మిదా అభినందించారు.

## మల్దకల్‌లో మద్దెల బండ గ్రామం ఉన్నత పాఠశాల ఉత్తమ ఫలితాలు

**అక్షర వేదం/మల్దకల్ :ఏప్రిల్ 30:** మార్చి 2025లో బిలి జరిగిన పదవ తరగతి వార్షిక పరీక్షల్లో బి మద్దెల బండ పాఠశాల ఉత్తమ ఫలితాన్ని సాధించింది.పాఠశాల నుండి పరీక్షకు 27 మంది విద్యార్థులు హాజరవ్వగా అందులో 23 గురు ఉత్తీర్ణత చెంది 85% ఫలితాన్ని సాధించింది. . ముగ్గురు విద్యార్థులు ఒక్కొక్క సబ్జెక్టులో, ఒకరు రెండు సబ్జెక్టులోలిఅనుత్తీర్ణతలి పొందారు.బి. అఖిల 514 మార్కులను సాధించి మల్దకల్ మండల టాపర్ గా నిలిచింది.జి. హరిత D/O గౌళ్ళ జగదీష్ 438 మార్కులు మద్దెలబండ పాఠశాల సెకండ్ టాపర్ గా నిలిచారు ఈ ఫలితా లను సాధించడంలో కృషి చేసిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు గ్రామ పెద్దలకు, పాఠశాల అభివృద్ధి అభివృద్ధిని ఆకాంక్షించే ప్రతి ఒక్కరికి పేరుపేరునా పాఠశాల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు,పదో తరగతిలో పాసైన విద్యార్థులకు అందరికీ కూడా హార్థిక శుభాకాంక్షలు తెలిపారు



B AKHILA



G HARITHA

## నాగవరంలో టఫ్ ఐడిసి నిధులను ఇష్టానుసారంగా అధికారులు, కాంట్రాక్టర్లు దుర్వినియోగం చేస్తున్నారు

● కాంట్రాక్టర్లపై,అధికారులపై చర్యలు తీసుకోవాలి: అఖిలపక్ష ఐక్యవేదిక



**అక్షర వేదం/వనపర్తి:** వనపర్తి 10 వవార్డు (నాగవరం) సందర్శించిన ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ మాట్లాడుతూ, టఫ్ ఐ డి సి నిధులతో ఈమధ్య కాలువలు రోడ్లు వేస్తున్న అధికారులు సరైన ఎస్టిమేట్లు లేకుండా కాలువలు, రోడ్లను నిర్మిస్తూ, ప్రజలకు అసౌకర్యం కలిగిస్తున్నారని, నిధులు దుర్వినియోగం చేస్తున్నారనీ , ప్రజలు తెలుపుతున్నారని , అవసరమైన చోట కాకుండా ఇస్తానుసారంగా కాంట్రాక్టర్ లు వేస్తున్నారని ఇసుక లేకుండానే డస్టుతో రోడ్లు వేస్తున్నారని అక్కడి ప్రజలు వాపోతున్నారని తెలిపారు.మెయిన్ రోడ్డుకు లింకు లేకుండానే విడిచిపెట్టి వేస్తున్నారని ఆరోపిస్తున్నారు. స్లోపూ ఉన్నచోట విడిచి పెడితే ప్రజలు ఆ ఎత్తు పై వెళ్ళటానికి కిందపడి ఆసుపత్రుల పలు అవుతున్నారని వాపోతున్నారనీ సతీష్ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సతీష్ యాదవ్ తో పాటు వెంకటేశ్వర్లు గౌడ్ యాదయ్య సతీష్ శివకుమార్ కృష్ణయ్య రాములు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## శ్రీకాంత్ చారి విగ్రహాన్ని ట్యాంక్ బండ్‌పై ఏర్పాటు చేయాలి

● బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి



**అక్షర వేదం,హైదరాబాద్:** మలిదశ తెలంగాణ తొలి అమరుడు శ్రీకాంత్ చారి విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేయాలని బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి డిమాండ్ చేశారు. ఉద్యమ నేపథ్యం ఉన్న గత ప్రభుత్వం ఉద్యమకారులను పూర్తిగా విస్మరించిందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకాంత్ చారి వర్ధంతి జయంతులను అధికారికంగా నిర్వహించాలని కోరారు. బుధవారం మల్లారెడ్డి గార్డెన్ లో శ్రీకాంత్ చారి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీకాంత్ పేరు మీద ఉద్యమకారులు కళాకారులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కార్పొరేటర్ బిక్షపతి, జాజుల శ్రీనివాస్ గౌడ్, శంకరమ్మ, దరువు అంజన్న, కుమారస్వామి, గన్నోజు రాజు, అరుణ హాజరై ఉద్యమకారుడు బిసి కుల సంఘాల జేఏసీ చైర్మన్ గణేష్ చారి ని ఘనంగా సత్కరించారు. అనంతరం జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ వచ్చే సంవత్సరం నుంచి శ్రీకాంత్ చారి వర్ధంతి జయంతిలను రవీంద్రభారతిలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తామని తెలిపారు. తెలంగాణ కోసం అమరులైన వాళ్లందరి పేరుమీద ట్రస్ట్ ఏర్పాటు చేసి ప్రతి సంవత్సరం మెమోటోలు అందజేస్తామన్నారు. గణేష్ చారి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం ఉద్యమకారులతోనే మొదలైన ఏర్పడ్డ రాష్ట్రంలో పాలన సాగించిన పాలకులు ఉద్యమకారులను పట్టించుకున్న పాపాన పోలేదని విమర్శించారు. జేఏసీ ఆధ్వర్యంలో అమరుల త్యాగాలను స్మరించుకుంటూ కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులతో పాటు ఉద్యమకారులు భారీగా పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ లక్ష్మీ వెంకటేశ్వర్ స్వామి దేవాలయంలో కళ్యాణ మండపం ప్రారంభోత్సవం హాజరైన ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి



**అక్షర వేదం/కె.టి దొడ్డి:** మండల పరిధిలోని పాగుంట ఈరోజు గద్వాల నియోజకవర్గం కె.టి దొడ్డి మండల పరిధిలోని పాగుంట వెంకటాపురం లోని శ్రీశ్రీశ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయం నందు నూతన కళ్యాణ మండపం ప్రారంభోత్సవం ముఖ్య అతిథిగా గద్వాల ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణమోహన్ రెడ్డి గారు హాజరయ్యారు. వేద పండితులు, ఈవో ఎమ్మెల్యే గారికి స్వాగతం పలికారు ముందుగా శ్రీశ్రీశ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో ఎమ్మెల్యే గారు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులను పొందడం జరిగినది. నూతన కళ్యాణ మండపం ను ఎమ్మెల్యే గారు రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించడం జరిగిందిఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ కురువ హనుమంతు, మాజీ ఎంపీపీ విజయ్, మాజీ వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు నాయకులు ఉరుకుంద, శేఖర్ రెడ్డి రాజేష్, ఆంజనేయులు చంద్రశేఖర్, వెంకన్న గౌడ్, హరి ప్రసాద్ గౌడ్, అమరేష్, శేఖర్ రెడ్డి, టిచర్ గోవిందు, ఆంజనేయులు,గోపి, యూత్ అధ్యక్షుడు మల్లేష్ గౌడ్, యువ వీరేష్, కాసీం, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నాపాల్గొన్నారు

## పలు వివాహ,నూతన గృహప్రవేశ వేడుకలలో పాల్గొన్న బండ్ల సాయి సాకేత్ రెడ్డి

**అక్షర వేదం/మల్దకల్ :ఏప్రిల్ 30:** కాంగ్రెస్ పార్టీ మాజీ జిల్లా అధ్యక్షులు పటేల్ ప్రభాకర్ రెడ్డి PACS ఛైర్మెన్ సుభాన్ ఈరోజు గద్వాల నియోజకవర్గం – గద్వాల పట్టణంలోని వివిధ ఫంక్షన్ హాల్ లో జరిగిన వివాహ మరియు గృహప్రవేశ వేడుకలకు హాజరై నూతన వధూవరులకు అక్షంతలు వేసి శు భాకాంక్షలు తెలియజేసిన గద్వాల శాసన సభ్యులు శ్రీ బండ్ల క్రిష్ణ మోహన్ రెడ్డి గారి తనయుడు బండ్ల సాయి సాకేత్ రెడ్డి వెంట పెద్దపల్లి అజయ్, మద్దెలబండ నారాయణ, పావనంపల్లి జయరాములు, నెమలికంటి రామాంజనేయులు, తెలుగు గోవిందు, లక్ష్మీకాంత్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, పాగుంట నవీన్ కుమార్ రెడ్డి,MRFవెంకటేష్,ఆయా గ్రామాల నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు పాల్గొన్నారు..



## ఘనంగా శ్రీ పరశురాముని జయంతి వేడుకలు



**హైదరాబాద్, ఏప్రిల్ 30 (అక్షర వేదం) :** బ్రాహ్మణ ఏక్తా సంఘం ఆధ్వర్యంలో యాప్రాల్‌లోని మల్లన్న ఆలయ ఆడిటోరియంలో శ్రీ పరశురామ జయంతి వేడుకలు ఓజా జీ అధ్యక్షతన జరిగాయి. బ్రాహ్మణ ఏక్తా సంఘ్ అధ్యక్షుడు పంకజ్ కుమార్ త్రిపాఠి ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ పోలీసు అధికారి(ఐపిఎస్) శ్రీరామ్ తివారీని పుష్పగుచ్ఛం, శాలువాతో సత్కరించి అభినందించారు. లక్ష్మణ్ తివారీ ముఖ్య అతిథికి నిత్య కర్మ పూజ ప్రకాష్ పుస్తకాన్ని, పవిత్ర దారాన్ని బహూకరించి కృష్ణ దేవ్ చౌబే సంగీతంతో స్వాగతం పలికారు. అందరు గురువులకు, గొప్ప వ్యక్తులకు బట్టలు, నిత్య కర్మ పూజా ప్రకాష్ పుస్తకాన్ని ఇచ్చి సత్కరించారు. ఇతర విశిష్ట బ్రాహ్మణ సోదరులకు దుస్తులు ఇచ్చి సత్కరించారు. అనంతరం ముఖ్య అతిథి, ఇతర ప్రముఖ బ్రాహ్మణులు పరశురాముడికి పుష్పగుచ్ఛాలు సమర్పించారు. ఈ సందర్భంగా ప్రత్యేక వక్తలు అవధేష్ మిశ్రా, వినోద్ ధర్ దూబే, విశాల్ భట్, టిఎన్.పాండే, రాజేశ్వర్ పాండే జీ తమ అభిప్రాయాలను పంచుకున్నారు. రణ్ విజయ్ చౌబే ముఖ్య అతిథికి పూలమాల వేసి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా దాదన్ తివారీ, రాజు పాండే, ఎల్ఎన్.చౌబే, ఎస్ఆర్.చౌబే, సంజయ్ పాండే, ధీరేంద్ర చౌబే, మోహన్ జీ పాఠక్, సంజయ్ కుమార్ పాండే, ఎస్.పి.పాండే, కేసరి పాండే, హైకోర్టు న్యాయవాది సుశీల్ పాండే, అఖిలేష్ పాండే, ఇతర బ్రాహ్మణులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో అమరేంద్ర పాఠక్, లక్ష్మణ్ తివారీ, దాదన్ తివారీ, మోహన్ జీ పాఠక్, రాజు పాండే పాల్గొన్నారు.

## సరస్వతి పుష్కరాల వసతులను పరిశీలించిన దుద్దిళ్ల శ్రీదర్ బాబు



**అక్షర వేదం/కాళేశ్వరం : ఏప్రిల్ 30:** పుష్కర మహోత్సవాలను దృష్టిలో పెట్టుకొని మంత్రి శ్రీధర్ బాబు అధికారులను ఆదేశించారు. కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి కాళేశ్వరంలో వివిఐపి ఘాట్, గోదావరి ఘాట్,100 గదుల సత్రం వైద్యశాలను పరిశీలించారు. శ్రీదర్ బాబు మాట్లాడుతూ గోదావరిలో వ్యర్థాలు తొలగించి పరిశుభ్రం చేయాలని సమయం చాలా తక్కువగా ఉందని, ఆశించిన స్థాయిలో ఇప్పటి వరకు పనులు జరగలేదని అధికారులు గుర్తించి నిర్దిష్ట కార్యాచరణతో పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. అవసరమైన సదుపాయాలను త్వరితగతిన అందుబాటులోకి తేవాలని అధికారులను ఆదేశించారు. పుష్కరాలకు భక్తులు పెద్ద ఎత్తున వచ్చే అవకాశం ఉన్నందున, విభాగాలు అధికారులు సమన్వయంతో పని చేయాలని మంత్రి స్పష్టం చేశారు. పనుల్లో నాణ్యత పాటించాలని ఆదేశించారు.ఎస్పీ కిరణ్ ఖర్గే , కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనుపు కలెక్టర్ విజయలక్ష్మి, పంచాయతి రాజ్, ఇరిగేషన్, ఆర్ డబ్ల్యూఎస్, వైద్య, దేవాదాయ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సవారమ్మ గ్రామ దేవతల ఉత్సవాల్లో పాల్గొన్న NHPS జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్...



**అక్షర వేదం/మల్దకల్:** మండలంలోని మేకలసోంపల్లి గ్రామంలో సవారమ్మ అవ్వ దేవర ఉత్సవాల్లో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ గారు ముఖ్యఅతిథిగా హాజరై గ్రామదేవతలను దర్శించుకున్నారు. అనంతరం నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో గ్రామ నాయకులు ఏర్పాటు చేసిన ప్రత్యేక విందులో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు, మండల నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## అరోరా డీమ్డ్ విశ్వవిద్యాలయ విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలి

● బలవంతపు పరీక్షలు, ఫీజు వసూలు విరమించుకోవాలి

● విశ్వవిద్యాలయ యాజమాన్యం మొండి వైఖరి విడనాడి విద్యార్థులకు న్యాయం చేయాలి ● బిఆర్ఎస్వి జిల్లా నాయకులు దంతం రాకేష్



**అక్షర వేదం/మేడ్చల్ మల్కాజ్గిరి, మేడిపల్లి, పర్వతాపురం, ఏప్రిల్ 30:** అరోరా డీమ్డ్ విశ్వవిద్యాలయ ఎంబీఏ,ఎంసీఏ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు పదిరోజులుగా విశ్వవిద్యాలయం మధ్యంతరంగా తీసుకొచ్చిన పరీక్ష షెడ్యూల్ ని వెంటనే వెనక్కి తీసుకోవాలని, ఆందోళన నిర్వహిస్తున్నారు. విద్యార్థుల ఆందోళనకు మద్దతుతెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా దంతం రాకేష్ మాట్లాడుతూ.. అరోరా విశ్వవిద్యాలయంలో 2023 వ సంవత్సరం ఎంబీఏ, ఎంసీఏ విద్యార్థులు దాదాపు 250 మంది విద్యార్థులు అడ్మిషన్ తీసుకోవడం జరిగింది. అడ్మిషన్ తీసుకునే ముందు కేవలం కోర్స్ కి సంబంధించిన పరీక్షలు మాత్రమే నిర్వహిస్తాం. ఇతర ఎటువంటి పరీక్షలు కానీ ఫీజులు కానీ ఉండవు అని విశ్వవిద్యాలయ యాజమాన్యం తెలియజేయడం జరిగింది. కానీ ఇంకో 4 నెలల వ్యవధిలో కోర్స్ పూర్తి కావస్తున్న తరుణంలో అర్ధాంతరంగా ఇతర పరీక్షలు రాయాలని, విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. మేము విధించిన పరీక్షలు రాయకపోతే మిమ్మల్ని ఫెయిల్ చేస్తామని విశ్వవిద్యాలయ యాజమాన్యం విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఈ విషయంలో విశ్వవిద్యాలయ యాజమాన్యం మొండి వైఖరికి పోకుండా విద్యార్థులకు న్యాయం చేసే విధంగా చర్యలు తెసుకోవాలని, అడ్మిషన్ తీసుకునే ముందు మీరు చెప్పిన మాట ప్రకారం పరీక్షలు నిర్వహించి, విద్యార్థులు విలువైన భవిష్యత్తు కాపాడాలని, వారికి న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది. లేని యెడల విద్యార్థులను న్యాయం బి ఆర్ ఎస్ వి నాయకులు వందలాదిమంది విద్యార్థులు పాల్గొన్నారు.

# కేంద్రం కులగణన ప్రకటన రాహుల్ గాంధీ పోరాట ఫలితమే

**• జాతీయ ఓబీసీ ఇంటలెక్చువల్ ఫోరం చైర్మన్ ఆళ్ల రామకృష్ణ**



హైదరాబాద్, ఏప్రిల్ 30 (అక్షర వేదం) : దేశంలో జనగణనలో కులగణన దేశవ్యాప్తంగా చేపట్టాలని కేంద్ర క్యాబినెట్ నిర్ణయాన్ని ప్రకటించడం హర్షనీయమని జాతీయ ఓబీసీ ఇంటలెక్చువల్ ఫోరం చైర్మన్ ఆళ్ల రామకృష్ణ అన్నారు. ఈ విజయం రాహుల్ గాంధీ దేనని ఆయన అన్నారు. ఈ మేరకు బుధవారం ఓబీసీ ఇంటలెక్చువల్ ఫోరం రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అన్ని పార్టీల మద్దతు కూడగట్టుకొని, తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 42 శాతం బీసీ బిల్లులను ఆమోదిస్తూ తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలని, 22 రోజుల పాటు ఆమరణ నిరాహార దీక్ష చేసిన బీసీ ఆజాది జేఏసీ చైర్మన్, హిందూ బీసీ మహాసభ జాతీయ అధ్యక్షులు బత్తుల సిద్దేశ్వర పటేల్ దీక్ష ఫలించిందన్నారు. నేడు కేంద్ర ప్రభుత్వం కులగణన చేపడతామని ప్రకటన విడుదల చేయడం గొప్ప పరిణామం అన్నారు. ఈ ఆమరణ నిరాహార దీక్షకు నేతృత్వం వహించిన ఆలిండియా ఓబీసీ ఇంటలెక్చువల్ ఫోరం చైర్మన్ ఆళ్ల రామకృష్ణ, హిందూ బీసీ మహాసభ కార్యవర్గానికి, బీసీ ఆజాది ఫెడరేషన్, రాష్ట్ర అంబేద్కర్ ఆజాది సంఘం, బీసీ సంక్షేమ సంఘంవివిధ రాజకీయ పార్టీలు, బీసీ సంఘాల నాయకులు బత్తుల సిద్దేశ్వర పటేల్ కు సంఘీభావం తెలిపినందుకు ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం జనగణనలో కుల గణన చేస్తామని ప్రకటించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఇదంతా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఒత్తిడికి తలొగ్గిన ఫలితంగానే బీసీలకు ఈ విజయం దక్కిందని వివరించారు. దేశంలోని 76 కోట్ల ఓబీసీల తరపున డబ్ల్యూనెం. 1414 /2020 లో జనగణనలో కులగణన చేపట్టాలని సుప్రీం కోర్టులో కేసు వేసి, డాక్టర్ కే.చౌహాన్ వంటి ప్రసిద్ధ లాయర్లను నియమించుకొని, గత ఆరేళ్లుగా తీవ్ర పోరాటం జరిపిన విషయం గుర్తు చేశారు. అన్ని సంఘాలను సమన్వయం చేసుకొని ముఖ్యంగా ఆలిండియా ఓబీసీ స్టూడెంట్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కిరణ్ కుమార్ సహకారంతో లక్ష పోస్టు కార్డుల ఉద్యమం కొనసాగించానని పేర్కొన్నారు. వీటన్నింటి ఫలితంగానే జనగణనలో కులగణనకు కేంద్రం నడుంబిగించినట్లు ఆయన స్పష్టం చేశారు.

# కాజీపేట పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన సీపీ



అక్షర వేదం/హనుమకొండ ఏప్రిల్ 30: వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ బుధవారం కాజీపేట డివిజన్‌లోని కాజీపేట పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. వరంగల్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన తరువాత తొలిసారిగా ఈ స్టేషన్‌కు వచ్చిన ఆయన, ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలు, సీసీ కెమెరాల పనితీరును పరిశీలించారు. అనంతరం స్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బందిపై సమాచారం తెలుసుకున్నారు. స్టేషన్ ఇన్‌స్పెక్టర్ సుధాకర్ రెడ్డితో మాట్లాడి, ఏ రకమైన నేరాలు అత్యధికంగా నమోదవుతున్నాయో, స్టేషన్‌లో ఎన్ని సెక్టార్లు ఉన్నాయో, వాటిలో ఎస్ఐలు చేపడుతున్న విధులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే, రౌడీ షీటర్లు, అనుమానితుల ప్రస్తుత పరిస్థితులపై సంబంధిత సెక్టార్ ఎస్ఐలతో చర్చించారు. స్టేషన్ పరిధిలో బ్లూ కోల్ట్స్ సిబ్బంది పనితీరు, వారి విధి నిర్వహణ సమయాల గురించి కూడా తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ అధికారులకు సూచనలు చేస్తూ, నేరాల నియంత్రణ కోసం "విజిబుల్ పోలీసింగ్" అత్యవసరమని, ఇందుకోసం నగరంలో నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ సందర్భంలో కాజీపేట ఏసీపీ తిరుమల్, ఇన్‌స్పెక్టర్ సుధాకర్ రెడ్డి, ఎస్ఐలు నవీన్, శివకృష్ణ, లవణ్ కుమార్ పాల్గొన్నారు.

# శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో స్నేహితులతో కలిసి ఆనందంగా గడపాలి

**• నేడు పదవి విరమణ చేసిన పోలీసు అధికారినీ ఘనంగా సన్మానించిన జిల్లా ఎస్పీ.టి. శ్రీనివాస రావు**

అక్షర వేదం/జోగులాంబ గద్వాల: పదవి విరమణ పొందిన పోలీస్ అధికారులు తమ శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో మరియు స్నేహితులతో ఆనందంగా గడపాలని జిల్లా ఎస్పీ.టి.శ్రీనివాస రావు ఐపీఎస్ అన్నారు. జిల్లాలో సుమారు 36 సంవత్సరాలుగా వివిధ హోదాలలో పనిచేసి నేడు పదవి విరమణ పొందుతున్న ఉండవల్లి పోలీస్ స్టేషన్ ఏ ఎస్సై.సుబ్బారెడ్డి దంపతులను జిల్లా ఎస్పీ తన ఛాంబర్ లో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ డిపార్ట్మెంట్లో సుదీర్ఘంగా సర్వీస్ పూర్తి చేసుకుని పదవీ విరమణ చేయడం ఏంతో అభినందనీయం అని, ఉద్యోగ నిర్వహణలో అంకిత భావంతో పనిచేసి అందరి మన్ననలను పొందినారని అన్నారు. వారి సర్వీస్ కు సంబంధించిన రిటైర్డ్ మెంట్ బెనిఫిట్ పత్రాలు అందచేశారు. పోలీస్ విభాగంలో సుధీర్ఘకాంగా విధులు నిర్వహించి పదవీవిరమణ చేసిన సిబ్బంది సేవను మరువమని పోలీసు రిటైర్ మెంట్ కేవలం తన వృత్తికే, కాని తన వ్యక్తిత్వానికి కాదు అని కొనియాడారు. విధి నిర్వహణలో పగలనక, రాత్రనక, పండగల సమయంలో భార్యా, పిల్లలకు దూరంగా ఉండి విధులు నిర్వహించినారని, పదవి విరమణ చేసిన పోలీసులు ఇకపై కుటుంబ సభ్యులతో అనందంగా వారి శేష జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్పీ మొగిలయ్య, కార్యాలయ ఏ.ఓ.సతీష్ కుమార్, అలంపూర్ సీ.ఐ.రవి బాబు, ఉండవల్లి ఎస్సై మహేశ్, డీసీ అర్బి ఎస్సై షుకూర్ తదితరులు పాల్గొన్నారు.



# పప్పెట్ తయారీపై రెండు రోజుల సృజనాత్మక శిక్షణా శిబిరం





అక్షర వేదం/రాయికల్ ఏప్రిల్ 30: రాయికల్ మండలలో వివేకవర్ధిని హై స్కూల్, ఆధ్వర్యంలో ఏప్రిల్ 29 మరియు 30 తేదీలలో ప్రీ-స్కూల్ మరియు ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయుల కోసం రెండు రోజుల సృజనాత్మక పప్పెట్ తయారీ శిక్షణా శిబిరం విజయవంతంగా నిర్వహించారు. ఈ శిక్షణా శిబిరాన్ని ప్రముఖ శిక్షకుడు దొంతి సతీష్ మాట్లాడుతూ ఈ శిబిరం ప్రధాన లక్ష్యం, చిన్న పిల్లల విద్యను మరింత ఆసక్తికరంగా చేయడంలో ఉపాధ్యాయులకు పప్పెట్ల వినియోగం పై అవగాహన కల్పించడం. శిక్షకుడు దొంతి సతీష్ వివిధ రకాల పప్పెట్ల తయారీ పద్ధతులను చూపించడంతో పాటు, తరగతిలో కథలు చెప్పడంలో వాటిని ఎలా వినియోగించాలో ప్రత్యక్షంగా వివరించారు. ఈ శిక్షణ ఉపాధ్యాయుల నుండి విశేష స్పందనను పొందింది. వారు సృజనాత్మక నైపుణ్యాలను అభివృద్ధి చేసుకొని, పిల్లలకు బోధనను మరింత చురుకుగా, రసవత్తరంగా బోధించేందుకు ప్రేరణ పొందారు. వివేకవర్ధిని హైస్కూల్ యాజమాన్యం దొంతి సతీష్ కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతూ, భవిష్యత్తులో ఉపాద్యాయులకు మరిన్ని వినూత్న శిక్షణ కార్యక్రమాలు చేపట్టేందుకు కట్టుబడి ఉందని తెలియజేసింది.

# పది ఫలితాలలో "ప్రగతి" ప్రభంజనం

**• 577 మార్కులతో రాయికల్ మండల్ ఫస్ట్**

**• 13 మంది 550కి పైగా మార్కులతో మండలంలో రికార్డు**



అక్షర వేదం/రాయికల్, ఏప్రిల్ 30: రాయికల్ పట్టణంలోని ప్రగతి హై స్కూల్ విద్యార్థులు అద్భుత విజయాలను నమోదు చేశారు బుధవారం వెలువడిన పదవ తరగతి ఫలితాల్లో. ప్రగతి విద్యార్థులు మండల స్థాయిలోనే కాక, జిల్లాలోనూ గొప్ప గుర్తింపు తెచ్చుకున్నారు. ఈ సందర్భంగా పిడుగు కీర్తన 577 మార్కులతో మండల స్థాయిలో మొదటి స్థానం పొందింది. ఆమెతోపాటు మూడపెల్లి సాక్షిత 574, కొత్త సుష్మా స్వరాజ్ 574, అయిత వాసంతి 573 మార్కులు సాధించి అత్యుత్తమ ప్రతిభ కనబర్చారు. మొత్తం 13 మంది విద్యార్థులు 550కి పైగా మార్కులు సాధించడంతో, ఇది మండలంలోనే అపూర్వ రికార్డుగా నిలిచింది. విద్యార్థుల ఈ గొప్ప విజయంపై పాఠశాల ప్రిన్సిపాల్ బాలె శేఖర్ మాట్లాడుతూ, "ప్రతి ఒక్క విద్యార్థి కృషితో, ఉపాధ్యాయుల అంకితభావంతో, తల్లిదండ్రుల సహకారంతో ఈ ఫలితాలు సాధ్యమయ్యాయి," అని చెప్పారు. కరస్పాండెంట్ జయశ్రీ, అకాడమిక్ డైరెక్టర్ నిఖిల్ కుమార్ విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు, స్నేహితులు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ విజయాలు ప్రగతి విద్యాలయంలో విద్యా ప్రమాణాలపై పెట్టిన నమ్మకానికి నిదర్శనంగా నిలుస్తున్నాయి. భవిష్యత్‌లో మరిన్ని విద్యార్థులు ఇలానే విజయపథంలో సాగాలని పాఠశాల యాజమాన్యం ఆశాభావం వ్యక్తం చేసింది.

# మహాత్మా బసవేశ్వరునికి నివాళులర్పించిన టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నాగరదొడ్డి వెంకటరాములు



అక్షర వేదం/జోగులాంబ గద్వాల: జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయం నందు సంఘసంస్కర్త సామాజికవేత్త సహజ సమ సమాజ ఏర్పాటుకు కన్నడ సమాజాన్ని ఒప్పించి మెప్పించి కులరహిత సమాజం కోసం పరితపించి 900 సంవత్సరాల క్రితమే సహపంక్తి భోజనాలను ఏర్పాటు చేసి మనిషికి కులం, మతం, లేదని మానవత్వమే గొప్పదని ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి స్వర్గీయ శ్రీ బసవేశ్వరుని నివాళులర్పించిన, అనంతరం మాట్లాడుతూ ఆయన స్ఫూర్తిని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అందుకున్న విషయం ప్రపంచానికి తెలిసింది. నేటికి కర్ణాటకలో బసవేశ్వర జయంతిని ఘనంగా ఇంటింటా ఒక పండుగల జరుపుకుంటున్నా ..అంటే ఆయన ప్రభావం సమాజంపై ఎంతగా ఉందో అర్థం చేసుకోవచ్చు నేటికీ కొనసాగుతున్న కుల, మత, సమాజానికి ఆయన ఉపదేశాలు ఉద్దేశాలు లక్ష్యాలు నెరవేరాల్సి ఉంది ఆయన ఆశయాన్ని కొనసాగించడానికి జయంతి సందర్భంగా అందరూ పునర్ అంకితం కావాలని పిలుపునిచ్చారు బసవేశ్వరునికి నివాళులు అర్పించిన వారిలో అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు మాచర్ల ప్రకాష్ తదితర ప్రజా సంఘాల నాయకులు ఉన్నారు.

# గాయాలతో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించిన బిజెపి యువ నాయకురాలు డికె స్నిగ్ధా రెడ్డి



అక్షర వేదం/జోగులాంబ గద్వాల: జోగులాంబ గద్వాల ఏరియా ఆసుపత్రిలో నిన్న సాయంత్రం గద్వాల జిల్లా కేంద్రంలోని న్యూ హౌసింగ్ బోర్డ్ రోడ్డు సమీపంలో విద్యార్థుల పై ఎర్రవల్లి నుండి వస్తున్న బొలెరో వాహనం ఢీ కొనడంతో కొంత మంది గాయాలతో హాస్పిటల్లో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించి వారికి మెరుగైన వైద్య అందించాలని వైద్య సిబ్బందిని కోరిన, బిజెపి యువ నాయకురాలు డికె.స్నిగ్ధా రెడ్డి. ఈ సందర్భంగా డీకే స్నిగ్ధా రెడ్డి మాట్లాడుతూ. ఐ.సి.యు లో, ఏ.సి.పనిచేయడం లేదని తాత్కాలిక ఫ్యాన్లు ఐ.సి.యు లో ఉంచారని అన్నారు. వెంటనే ఐసీయూ లో ఏసీ లు బాగు చేయించాలని రోగులకు అన్ని విధాలుగా మెరుగైన వైద్యం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు, మాజీ జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి, రాష్ట్ర కౌన్సిలింగ్ మెంబర్ అక్కల రమాదేవి, అసెంబ్లీ పోటీ చేసిన బలిగేరా అభ్యర్థి శివారెడ్డి, పట్టణ అధ్యక్షురాలు రజక జయశ్రీ నరసింహులు, బిజెపి నాయకులు చిత్తారి కిరణ్, దేవదాసు, నరసింహ శెట్టి, తరుణ్ తదితరులు ఉన్నారు.

# కేంద్ర ప్రభుత్వ నిర్ణయం అభినందనీయం

**- బీసీ జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్**



హైదరాబాద్, ఏప్రిల్ 30 (అక్షర వేదం) : కేంద్ర ప్రభుత్వం జనాభా లెక్కలతో పాటు కుల గణనను చేపడుతామనడం అభినందనీయమని బీసీ జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ అన్నారు. బుధవారం కేంద్రమంత్రి వర్గం దేశ వ్యాప్తంగా కులగణన చేస్తామన్ని నిర్ణయం తీసుకున్నందుకు కేంద్ర ప్రభుత్వానికి డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు. బీసీ జన చైతన్య పోరాట ఫలితం భాగంగానే కేంద్ర ప్రభుత్వం కుల గణనపై నిర్ణయం తీసుకుందన్నారు.

# ఎల్.ఓ.సిలను అందించిన ఎమ్మెల్యే



అక్షర వేదం/అలంపూర్: జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు విజయుడు నేడు అలంపూర్ నియోజకవర్గంలో అయిజ పట్టణానికి చెందిన విజయ్ రెడ్డి కి 3లక్షల రూపాయల ఎల్ఓసి, చెక్కును అందజేశాడు. వడ్డేపల్లి మండలం శాంతినగర్ గ్రామానికి చెందిన ఎం.కర్రెప్ప కు 5 లక్షల రూపాయల ఎల్ఓసి చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి ఫలితాలలో గట్టు మండలం విజయ దుందుభి










అక్షర వేదం/గద్వాల/గట్టు: జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండల కేంద్రంలో నేడు విడుదలైన పదవ తరగతి పబ్లిక్ పరీక్షల ఫలితాలలో గట్టు మండలంలోని ఇందువాసి, తప్పెట్ల మొరుసు, చాగదోణ, బోయలగూడెం, కేజీబీవీ మరియు సోషల్ వెల్ఫేర్ 100% ఉత్తీర్ణత సాధించగా. జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాల గట్టు 97%, మాచర్ల 97%, ఆరగిద్ద 96%, గొర్లఖాన్ దొడ్డి 88%, ఆలూరు 74% ఉత్తీర్ణత సాధించాయి మండల టాపర్స్, అక్షయ -576 సోషల్ వెల్ఫేర్ గట్టు, జి.మేఘన- 572% శృతి - 570 ప్రథమ ద్వితీయ మరియు తృతీయ స్థానాలను కైవసం చేసుకోవడం జరిగింది. గట్టు మండలం అక్షరాస్యతలో ఆకాశమే హద్దుగా ఎదుగుతూ, భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలుస్తుంది.

# క్షతగాత్రులను సొంత వాహనంలో హాస్పటల్‌కు తరలించి మానవత్వం చాటుకున్న డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి



అక్షర వేదం/వనపర్తి: వనపర్తి మండలం క్రిష్ణగిరి కి చెందిన వ్యక్తి రోడ్డు ప్రమాదానికి గురి కావడం తో చిన్నారెడ్డి పలు వివాహ కార్యక్రమాలకు హాజరై వనపర్తి తిరిగి వస్తుండగా గాయపడిన క్షతగాత్రులను చూసి చలించిపోయి చిన్నారెడ్డి తన సొంత వాహనం లో క్షతగాత్రులను హాస్పటల్ కు తీసుకెళ్లి అడ్మిట్ చేయించి డాక్టర్లకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. లిక్రిష్ణగిరి గ్రామస్తులు, రహదారిపై వెళ్తున్న వాహనదారులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి మానవత్వం చాటుకోవడంతో వారందరూ అభినందించారు

# ఆపరేషన్ కగార్ నిలిపి వేయాలి

- ముళుగు జిల్లా కేంద్రంలో ప్రజా సంఘాల భారీ శాంతి ర్యాలీ
- తెలంగాణ రాష్ట్ర మంత్రి సీతక్క ద్వారా కేంద్రానికి ప్రజా సంఘాల వినతి



అక్షర వేదం/పెద్దపెల్లి: గత 10 సంవత్సరాలుగా మధ్య భారతదేశంలోని ఆదివాసులపై దాడులు చేస్తూ నక్సలైట్ల అణచివేత పేరుతో ఆదివాసీ ప్రజలను అణచి వేస్తున్న కేంద్ర ప్రభుత్వం గత సంవత్సర కాలం నుండి ఆపరేషన్ కగార్ పేరుతో కొనసాగిస్తున్న మారణకాండను వెంటనే నిలిపివేయాలని ఆదివాసీ, దళిత, ప్రజా సంఘాలు డిమాండ్ చేశారు.ములుగు జిల్లా కేంద్రంలో వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బుధవారం జరిగిన భారీ శాంతి ర్యాలీ చేసిన అనంతరం ప్రజా సంఘాల నాయకులు సోమ రామమూర్తి,జైసింగ్ రాథోడ్,సిద్ధబోయిన లక్ష్మీనారాయణ, సాయిని నరేందర్, పోరిక ఉదయ్ సింగ్ నాయక్,ముంజాల బిక్షపతి,వట్టం ఉపేందర్,బొట్ల బిక్షపతి లు తెలంగాణ పంచాయతీ రాజ్ మంత్రి సీతక్క ద్వారా కేంద్ర ప్రభుత్వానికి ఇచ్చిన వినతి పత్రంలో ఆపరేషన్ కగార్ ను వెంటనే నిలిపివేయాలని,మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని డిమాండ్ చేశారు.మావోయిస్టులపై దాడుల పేరుతో మధ్య భారతదేశంలోని ఆదివాసీ చట్టాలను ఉల్లంఘించి వేలాది మంది అమాయక ఆదివాసీలను చంపేశారని,కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా ఆపరేషన్ కగార్ పేరుతో మార్చి 2026 వరకు మావోయిస్టులను అంతమొందిస్తామని ప్రకటించి ఆదివాసీలపై మారణహెూమాన్ని కొనసాగించడం దుర్మార్గమని పేర్కొన్నారు.భారతదేశాన్ని ఇతర దేశాల నుండి రక్షించడానికి నియమించబడిన మిలటరీని స్వంత ప్రజలను చంపడానికి ఉపయోగించడం కేంద్ర ప్రభుత్వ హేయమైన చర్య అని అన్నారు.మధ్య భారతంలోని కేంద్ర బలగాలను వెంటనే వెనక్కి తీసుకొని మావోస్టులతో శాంతి చర్చలు జరపాలని వారు డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులతో చేయవలసిన శాంతి చర్చలకు రాష్ట్ర మంత్రి సీతక్క చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ములుగు జిల్లా కేంద్రం డి ఎల్ ఆర్ ఫంక్షన్ హాల్ నిండి ప్రారంభమైన శాంతి ర్యాలీకి ములుగు, భూపాలపల్లి, మహబూబాబాద్ జిల్లాల నుండి పెద్ద ఎత్తున తరలివచ్చిన ఆదివాసులు జిల్లా కేంద్రంలో నిర్వహించిన ర్యాలీలో కగార్ హటావో – బస్తర్ బచావో,ఆదివాసీ బచావో – కగార్ హటావో,శాంతి చర్చలు జరపాలి,ఆదివాసీలను కాపాడాలని, సహజ వనరులను కాపాడాలని, భారత్ లో శాంతిని నెలకొల్పాలని నినాదాలు చేశారు.రాజారపు భాస్కర్, పాయం అనిత,కొమరం సమంత,గంటమూరి భాగ్యలక్ష్మి,ఆలం కిషోర్, ధబ్బకట్ల శ్రీకాంత్, కొప్పుల రవి,లకావత్ కరుణాకర్,సమ్మయ్య రాథోడ్,శంకర్ నాయక్,పాలకుర్తి పాపయ్య, లచ్చు పటేల్,గట్ల రాజయ్య,సిద్ధబోయిన శ్రీకాంత్, పాలకుర్తి తిరుపతి తదితరులు పాల్గొన్నారు

# గ్రామాల్లో స్వచ్ఛమైన తాగునీరు, పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి: జిల్లా అదనపు కలెక్టర్



అక్షర వేదం/జోగులాంబ గద్వాల్: గ్రామాల్లో స్వచ్ఛమైన తాగునీరు, పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు అధికారులను ఆదేశించారు. బుధవారం ఐడీవోసీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాస్థాయి తాగు నీరు, పారిశుధ్య కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో బహిరంగ మల విసర్జన పూర్తిగా నిర్మూలించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రతి గ్రామంలో నీటి నాణ్యతను క్రమం తప్పకుండా పరీక్షించి అవసరమైన ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని అన్నారు. ఇంకొక గుంతల వల్ల భూగర్భ జలాలు పెరుగుతాయని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలు, ఆస్పత్రులు, ఇతర ప్రభుత్వ భవనాల్లో రూఫ్ టాఫ్ హార్వెస్టింగ్ ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందించాలని అన్నారు.పాత బోర్ల రీచార్జింగ్ ద్వారా భూగర్భ జలాలను పెంపొందించే విధంగా వ్యవసాయ అధికారులు పని చేయాలన్నారు. బహిరంగ మలవిసర్జన నివారణపై ఆరోగ్య విభాగం ప్రత్యేక దృష్టి సారించాలని, కెనాల్స్, చెరువుల పునరుద్ధరణపై దృష్టి పెట్టాలని ఇరిగేషన్ అధికారులకు సూచించారు. అన్ని గ్రామ పంచాయతీలలోని పాఠశాలలు,హెల్త్ సెంటర్లు,అంగన్‌వాడీ కేంద్రాల్లో పంచాయతీ భవనాల్లో,గ్రామ మురుగు నీరు,కాలువ చివరలో కమ్యూనిటీ ఇంకుడు గుంతలు నిర్మించాలన్నారు. తద్వారా నీరు భూమిలో చేరి భూగర్భ జలాలు పెంచేందుకు దోహదపడుతుందని తెలిపారు. ప్లాస్టిక్ నియంత్రణకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో మిషన్ భగీరథ ఇంట్రా ఈ.ఈ శ్రీధర్ రెడ్డి, నీటి పారుదల శాఖ ఈ.ఈ శ్రీనివాస రావు, వైద్య శాఖ ప్రోగ్రాం ఆఫీసర్ డా. సంధ్య కిరణ్ మయి, కమిటీ సభ్యులు తదితరులు, పాల్గొన్నారు.

# ఉప్పేర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ ఫలితాల్లో విజయకేతనం ఎగరవేశారు



అక్షర వేదం/ధరూర్: 10 వ ఫలితాల్లో 93% ఉత్తీర్ణత తో విజయకేతనం ఎగురవేసిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉప్పేరు ధరూర్ మండలంలోని రెండవ అతిపెద్ద పి ఎం శ్రీ.పాఠశాల అయిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉప్పేరు లో 109 గురు బాల బాలికలు పరీక్షకు అప్పీయర్ కాగా 101విద్యార్థిని విద్యార్థులు ఉత్తీర్ణత పొంది 93%సాధించడం జరిగింది. సబ్జెక్ట్ ఉపాధ్యాయులు తమ నిరంతర శ్రమతో.కృషితో మంచి రిజల్ట్ రావడానికి కృషి చేసినందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు దండే గౌరీ శంకర్ అందరికీ పేరుపేరునా హృదయపూర్వక అభివందనములు మరియు పాస్ అయిన విద్యార్థినీ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఇంగ్లీష్ మీడియం విద్యార్థులు 100% రిజల్ట్ తో స్కూల్ టాపర్ గా కుమారి అమృత 498 మార్కులనుసెకండ్ టాపర్ గా వరుణ్ చారి 485 మార్కులను థర్డ్ టాపర్ గా సాయితేజ 479 మార్కులను సాధించారూ






# కళ్యాణ మండప ప్రారంభోత్సవంలో జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ



అక్షర వేదం/జోగులాంబ గద్వాల: గద్వాల నియోజకవర్గం జోగులాంబ గద్వాల జిల్లా కేటిదొడ్డి మండలం వెంకటాపురం పాగుంట శ్రీశ్రీశ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో కర్ణాటక భక్తుల సహకారంతో నిర్మించిన కళ్యాణ మండపం ప్రారంభోత్సవ కార్యక్రమంలో,జెడ్పి మాజీ చైర్ పర్సన్,కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ. పాల్గొని గుమ్మడికాయ కొట్టి ప్రారంభించారు.పాగుంట వెంకన్న స్వామి వారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం గ్రామ,పెద్దలు శాలువా కప్పి పుష్ప గుచ్ఛంతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తిమ్మరెడ్డి,మహానంది రెడ్డి, పాతపాలెం ఆనంద్ గౌడ్, యుగేందర్ రెడ్డి,పద్మరెడ్డి,మురళి టిఎన్ఆర్ జగదీష్,మాజీ సింగిల్ విండో చైర్మన్ సీసాలు వెంకట్ రెడ్డి,యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఆర్.తిరుమలేష్,పటేల్ శ్రీనివాసులు,నరేష్,రంగస్వామి, కపట్రాల వెంకట్రాములు, ఓబులోనిపల్లి పరుశరాముడు, అయ్యప్ప,లక్ష్మణ్,దడవాయి నర్సింహులు తదితరులు ఉన్నారు.

# ఇందిరమ్మ కమిటీ సభ్యులు అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వకుండా అన్యాయం చేస్తున్నారని గాజుల కృష్ణరెడ్డి దుయ్యబట్టారు



అక్షర వేదం/గద్వాల/కేటిదొడ్డి: జోగులాంబ గద్వాల జిల్లా ఇల్లు ఉన్న వారి పేర్లు లిస్టులో ఉన్నాయని,ఇండ్లు లేక పట్టణాల్లోకి పోయి పని చేసుకుంటూ జీవించే పేదలకు ఇల్లు మంజూరు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి అర్హులైన వారిని గుర్తించి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని కోరారు.ఇందిరమ్మ కమిటీల్లో కాంగ్రెస్ లీడర్ల పెత్తనంతో లబ్ధిదారులకు అన్యాయం జరుగుతుంది.గాజుల కృష్ణా రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.అనర్హులకు ఇండ్లు ఇస్తే అధికారులు బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు.పారదర్శకంగా వ్యవహరించాలని లేని పక్షంలో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు.ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో తీవ్ర అన్యాయం జరగనున్నట్లు చెప్పారు.స్థానిక ఎమ్మెల్యే,అర్హులకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలీ. ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక జిల్లా కలెక్టర్ ప్రత్యేక పర్యవేక్షణలో చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు

# పోలీస్ స్టేషన్ పరిసరాలను నిత్యం పరిశుభ్రంగా ఉంచుకోవాలి

అక్షర వేదం/జోగులంబ గద్వాల్: డయల్ –100 కాల్స్ కు బ్లూ కోల్ట్స్ సిబ్బంది వెంటనే స్పందించాలిశాంతి నగర పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ టి . శ్రీనివాస రావు ఐ పి ఎస్ పోలీస్ స్టేషన్ లోని పరిసరాలు ఆహ్లాదకరమైన వాతావరణం ఉండేలా చర్యలు తీసుకోవాలని, అత్యవసర పరిస్థితుల్లో వినియోగించే డయల్ – 100 కాల్స్ కు వెంటనే స్పందించాలని మరియు పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు తక్షణమే న్యాయం జరిగేలా కృషి చేయాలని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు, ఐపీఎస్ శాంతి నగర ఎస్సై కి సూచించారు.బుధవారం శాంతి నగర్ పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ ఆకస్మికంగా సందర్శించి స్టేషన్ రికార్డ్స్ ను, స్టేషన్ పరిసరాలను మరియు పోలీస్ స్టేషన్ లో సిబ్బంది నిర్వహిస్తున్న విధులను తనిఖీ చేశారు.అందులో భాగంగా సిబ్బంది యొక్క ప్రాపర్ యూనిఫామ్ మెంటేనేన్స్ ను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను, ఆవరణలో వాహనాల పార్కింగ్ ప్రదేశాలు. రిసెప్షన్, స్టేషన్ రైటర్, టెక్ టీమ్, ఎస్ హెచ్ వో, మెన్ రెస్ట్ రూమ్ లాక్ అప్ రూమ్ ను పరిశీలించారు. టౌన్ కు సంబంధించి సి సీ కెమెరాల కెమెరాల పని తీరును పరిశీలించారు స్టేషన్ లో రోజు వారీగా నిర్వహిస్తున్న జనరల్ డైరీ, బీట్ డ్యూటీ బుక్స్, సుపీరియర్ ఆఫీసర్స్ విసిటింగ్ బుక్స్ తదితర రికార్డ్స్ ను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ స్టేషన్ సిబ్బందితో మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ పరిసరాలను నిత్యం పరిశుభ్రంగా ఉంచుకోవాలని, స్టాఫ్ కు ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకవచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు.పోలీస్ స్టేషన్ లో ఎంత మంది సిబ్బంది ఉన్నారు, వారు ఏ ఏ విధులు నిర్వహిస్తున్నారో పరిశీలించారు. పోలీస్ స్టేషన్ నుండి రోజు ఎన్ని బ్లూ కోల్ట్స్, పెట్రో కార్స్ విధులు నిర్వహిస్తున్నాయని పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కడెక్కడ ఎన్ని బిట్స్ నడుస్తున్నాయని తెలుసుకొని ప్రాపర్ గా పెట్రోలింగ్ నిర్వహిస్తూ దొంగతనాలు జరగకుండా చూసుకోవాలని ఆదేశించారు. విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టి రోడ్డు ప్రమాదాలను నియంత్రించాలని అన్నారు డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించాలని, బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం 24%ఇ%7 గస్తీ నిర్వహించాలని సిబ్బంది తమకు కేటాయించిన కాలనీలలో పూర్తి సమాచారం సిబ్బంది అందరి దగ్గర ఉండాలని, తరచూ గ్రామాలను సందర్శించి సైబర్ నేరాలు, ఆన్లైన్ మోసాల పై , మూడ నమ్మకాలు, బాల్య వివాహాల పై అవగాహన కల్పించాలని అన్నారు. ప్రజలకు ఎప్పుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని, ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డి ఎస్పీ వై. మొగులయ్య, సిఐ టాటా బాబు, ఎస్సై నాగ శేఖర్ రెడ్డి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు



# ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారులకు శ్రీదర్ బాబు శంకుస్థాపన



అక్షర వేదం/మహాదేవపూర్ : ఏప్రిల్ 30 : బుధవారం మహాదేవపూర్ మండలం ఎల్కేశ్వరంలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులకు ఇండ్లు నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేశారు.శ్రీధర్ బాబు మాట్లాడుతూ సమాజంలోని పేదవర్గాలకు గౌరవప్రదమైన జీవన వాతావరణాన్ని కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం ద్వారా నివాస అవసరాలను తీర్చడమే కాదు, మెరుగైన మౌలిక వసతులు కూడా కల్పించనున్నామని తెలిపారు. ప్రభుత్వ సంకల్పం ప్రతి కుటుంబానికి ఇల్లు మౌలిక వసతులను అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇండ్లు నిర్మించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణంలో నాణ్యత, సమయ పాలన పాటించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ విజయ లక్ష్మి, ఎంపిడిఓ వెంకటేశ్వర రావు, తహసీల్దార్ ప్రహ్లాద్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

# సమయానికి ఆపద్బాంధవుడిల ఆదుకున్నాడు



అక్షర వేదం/మహాదేవపూర్ : ఏప్రిల్ 30 : మండలం నుండి కాటారంకి ఆటోలో వెళ్తుండగా మార్గమధ్యలో బొమ్మ పూర్ క్రాస్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో అటువైపు వెళుతున్న మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు గాయాలైన వారిని గమనించి తన వాహనాన్ని ఆపి విషయం తెలుసుకొని వెంటనే వారిని తన స్కార్పియో ప్రత్యేక వాహనంలో తీసుకు వెళ్లడం జరిగింది వారికి దగ్గర ఉండి మెరుగైన చికిత్స చేయాలని పోలీసులకు ఆదేశించారు అవసరమైతే వైద్య సిబ్బందితో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరిన శ్రీధర్ బాబు ఈ సంఘటన లో కాంగ్రెస్ నాయకులు తదితర వ్యక్తులు పాల్గొన్నారు.

# వధూవరులను ఆశీర్వదించిన గట్ల దేవేందర్ రెడ్డి



అక్షర వేదం/మహా ముత్తారం : ఏప్రిల్ 30 : మండలం మీనాజీపేట గ్రామానికి చెందిన, మూడెత్తుల పూజిత రాజకుమార్ మేడ జ్ఞానేశ్వరి కుమార్, గార్ల వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు గట్ల దేవేందర్ రెడ్డిఈ కార్యక్రమంలో నాయకులు పింగళి మల్లారెడ్డి, కంకణాల చంద్రమౌళి, మహిళా నాయకురాలు చింతకింది లక్ష్మి యువజన కాంగ్రెస్ నాయకులు నీలాల రాజు, చీర్ల మధుకర్, నీలాల నవీన్, నీలాల ప్రశాంత్, మరియు తదితరులు పాల్గొన్నారు.

# రక్షణతో కూడిన ఉత్పత్తి చేయాలి: సేఫ్టీ జిఎం

అక్షరవేదం /గోదావరిఖని: ఏప్రిల్ 30: రామగుండం రీజియన్1, జిడికే ఓ.సి5 లో జరుగుచున్న బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత, పని ప్రదేశాలను బుధవారం కార్పొరేట్ సేఫ్టి జిఎం చింతల శ్రీనివాస్ తనిఖీ చేశారు. బ్లాస్టింగ్ సమయంలో తీసుకొంటున్న జాగ్రతల ను పరిశీలించి, రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించాలని తగు సూచనలు చేశారు. యస్.ఓటు జిఎం గోపాల్ సింగ్, సాయి ప్రసాద్, పివో చంద్ర శేఖర్, ఏరియా కాలరీ మేనేజర్ రమేష్, శ్రీనివాస్ సేఫ్టీ ఆఫీసర్ పి. శ్రీనివాస్ తదితరులు పాల్గోన్నారు.



# నర్సింగ్ విద్యార్థినులను ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో నివాళులర్పించిన విద్యార్థి సంఘం నాయకులు



**అక్షర వేదం/జోగులాంబ గద్వాల:** గద్వాల జిల్లా కేంద్రంలోని కొత్త హౌసింగ్ బోర్డు దగ్గర నిలిచి ఉన్న నర్సింగ్ విద్యార్థులను బొలెరో వాహనం అతివేగంతో ఢీకొట్టడంతో అక్కడే ఉన్న నర్సింగ్ విద్యార్థులు మక్తల్ కు చెందిన మహేశ్వరి మరియు వనపర్తికి చెందిన మనిషా శ్రీ అకస్మాత్తుగా మృతి చెందారు చనిపోయిన ఇద్దరు విద్యార్థినిలకు ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని వారికి ఎక్స్గ్రేషియా చెల్లించాలని కోరారు అలాగే నర్సింగ్ కళాశాలను సందర్శించి కళాశాల యజమాన్యం వారితో వివరాలు తెలుసుకోవడం జరిగింది గద్వాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ఘటన స్థలానికి చేరుకొని ప్రణీత కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది , అలాగే సంగారెడ్డి చెందిన యువకుడు కాలు విరగడంతో వారి కుటుంబ సభ్యులకు మాట్లాడి ధైర్యం చెప్పడం జరిగింది గద్వాల జిల్లా కేంద్రంలోని ప్రతి మంగళవారం రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని,దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టి జాగ్రతలు తీసుకోవాలని అధికారులను కోరారు. అలాగే మృతి చెందిన వారి కుటుంబానికి న్యాయం చేయాలని ఆయన తెలిపారు అలాగే గద్వాల డిపో మేనేజర్ తో చరవాణిలో మాట్లాడడం జరిగింది విద్యార్థులకు నర్సింగ్ కాలేజ్ దగ్గర ప్రతిరోజు సమయపాలన బస్సు సౌకర్యం కల్పించాలని , విద్యార్థులు బస్సు ఆపిన వెంటనే బస్సులు ఆపకుండా వెళుతున్న డ్రైవర్ల పై చర్యలు తీసుకోవాలని కోరారు డిఎం ప్రత్యేకంగా నర్సింగ్ కళాశాల విద్యార్థులకు బస్సు ఆపి ఎక్కించుకుని వచ్చే విధంగా చూస్తామని హామీ ఇచ్చారు కార్యక్రమంలో పిడి ఎస్ యు జిల్లా అధ్యక్షుడు హలీం పాషా, ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి జమ్మిచెడు కార్తీక్, పి వై ఎల్ జిల్లా అధ్యక్షుడు బీరెల్లి దానయ్య, యు ఎస్ ఎఫ్ ఐ వామన పల్లి రంగస్వామి, టీపీఎఫ్ నాగన్న ,తదితరులు పాల్గొన్నారు

# ఆర్.ఓ.ఆర్. చట్టం గురించి రైతులు తెలుసుకోవాలి

- భూములకు విరాసత్ చేసే ముందు సమగ్ర విచారణ చేయాలి
- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్




**అక్షర వేదం/మంచిర్యాల:** భూభారతి నూతన ఆర్.ఓ. ఆర్. చట్టం గురించి రైతులు పూర్తిగా తెలుసుకోవాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులకు సూచిం చారు.బుధవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని మైనారిటీ ఫంక్షన్ హాల్ (షాది ఖాన) లో భూభారతి నూతన ఆర్.ఓ.ఆర్. చట్టంపై అవగాహన సదస్సుకు జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాసరావు, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు అనిత, తహశిల్దార్ రఫతుల్లా లతో హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి నూతన ఆర్.ఓ.ఆర్. చట్టం ద్వారా రైతులకు భూమిపై హక్కు, రికార్డులలో తప్పుల సవరణకు అవకాశం కల్పించడం జరిగిందనిచెప్పారు. రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేసే ముందు భూముల పూర్తి వివరాలతో సర్వే చేసి, మ్యాప్ తయారు చేయడం జరుగుతుందని వివరించారు.అంతేకాకుండా పెండింగ్ సాదా బైనామా దరఖాస్తులను పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. భూమి హక్కులు ఏ విధంగా సంక్రమించినా ముటేషన్ చేసి రికార్డులో నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు.పాసు పుస్తకాలలో భూమి పటం నమోదు చేయడం జరుగుతుందని అన్నారు.భూ సమస్యల పరిష్కారానికి 2 అంచెల అప్పీల్ వ్యవస్థ ఏర్పాటు చేయడం జరిగిందని, భూధార్ కార్డుల జారీ, ఇంటి స్థలాలకు, ఆబాది, వ్యవసాయేతర భూములకు హక్కుల రికార్డు, రైతులకు ఉచిత న్యాయ సహాయం, గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణతో పాటు మోసపూరితంగా హక్కుల రికార్డులు మార్చి ప్రభుత్వ, భూదాన్, అసైన్డ్, దేవాదాయ, వక్ఫ్ భూములకు పట్టాలు పొందితే రద్దు చేసే అవకాశం వంటి అంశాలను పొందు పర్చడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఒక మండలాన్ని ఎంపిక చేసి మండలంలోని అన్ని రకాల సమస్యలను తెలుసుకొని జూన్ 2వ తేదీ వరకు పరిష్కరించి సంబంధిత పూర్తి వివరాలతో ప్రభుత్వానికి నివేదిక అందించడం జరుగుతుందని పేర్కొన్నారు.మిగిలిన మండలాలలోని సమస్యలను గుర్తించి ఆగస్టు 15వ తేదీ లోగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని చెప్పారు. గ్రామాలలో నెలకొన్న సమస్యలపై దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని వివరించారు. గ్రామస్థాయిలోని సమస్యలపై పూర్తి స్థాయిలో దృష్టిని కేంద్రీకరించి పరిష్కరించే దిశగా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. రైతులకు పట్టాభూమి, లావుని పట్టా, ఇతర రకాల భూములకు సంబంధించిన సమస్యలను ప్రభుత్వ ఆదేశాలు, చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు. టైటిల్, పొసెషన్ సంబంధిత సమస్యలు, కోర్టులో కొనసాగుతున్న కేసులను మినహాయించి మిగిలిన వాటిని పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి నూతన ఆర్.ఓ.ఆర్. చట్టంలో పొందుపరిచిన అంశాలను రైతు ప్రయోజనం దిశగా పూర్తి స్థాయిలో అమలు చేసేందుకు నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# లోక్ అదాలత్‌లో పెద్ద ఎత్తున పరిష్కారం

- చెక్ బౌన్స్ కేసులను పెద్దమొత్తంలో పరిష్కారానికి కృషి చేయాలి



**అక్షర వేదం/భూపాలపల్లి : ఏప్రిల్ 30:** బ్యాంకు మేనేజర్లు న్యాయ వాదులతో, జరిగిన సమావేశం చెక్ బౌన్స్ కేసులను పరిష్కరించాలనే ఉద్దేశంతో జూన్ 09 నుండి 14 వ తేదీ వరకు నిర్వహించబోయే స్పెషల్ లోక్ అదాలత్ లో పెద్ద ఎత్తున పరిష్కారం చేసేందుకు కృషి చేయాలనీ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి శ్రీ ఏ. నాగరాజు తెలిపారు. న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో బ్యాంకు మేనేజర్లు, న్యాయవాదులతో బుధవారం సమన్వయ సమావేశం నిర్వహించారు. జడ్జి మాట్లాడుతూ బ్యాంకులలో మరియు కోర్టులలో పెండింగులో ఉన్నటువంటి చెక్ బౌన్స్ కేసులను పరిష్కారం చేయడానికి బ్యాంకు మేనేజర్లు, న్యాయవాదులు కలిసిరావాలని అన్నారు. ఆర్థిక నేరాలను కట్టడి చేయడం నేటి అవసరం అని జడ్జి తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జి. అఖిల, అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ వి. శ్రావణ్ రావు , సీనియర్ న్యాయవాదులు మెరుగు రవీందర్ , స్పెషల్ పి.పి. ఎన్. విష్ణువర్ధన్ రావు , సి.హెచ్. రాజేందర్ , కే .కవిత అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ ప్రియాంక , ఏ. జి. పి. ఇందరపు శివకుమార్ , రేగుల రాకేష్ , భూక్యా రమేష్ నాయక్ ఎస్. బి. ఐ మరియు ఐ. సి. ఐ.సి. ఐ బ్యాంకు ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఉచిత వేసవి శిక్షణ శిబిరాన్ని ప్రారంభించిన జీఎం



**అక్షర వేదం/గోదావరిఖని: ఏప్రిల్ 30:** ఆర్జీ1 వర్క్ పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సింగరేణి ఉద్యోగుల పిల్లలు, మాజీ ఉద్యోగుల పిల్లలు, పరిసర ప్రభావిత ప్రాంత పిల్లలకు జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో బుధవారం ఉచిత వేసవి శిక్షణ శిబిరాన్ని జీఎం డి.లలిత్ కుమార్ ప్రారంభించారు. జీఎం మాట్లాడుతూ, ఈ వేసవి సెలవులలో బాల బాలికలకు నెల రోజులు క్రీడా శిక్షణ శిభిరం ద్వారా వారి మానసిక పరిపక్వత ఎదుగుదలకు జీవితంలో సాధించాలనే తపన, పట్టుదల పెరగడమే కాకుండా వివిధ క్రీడాంశాలలో ఆసక్తి కనబర్చి ఒక పోటీ తత్వం, గెలుపొందలనే తపన క్రమ శిక్షణ అలవర్చుతుందని తెలిపారు. ఈ వేసవి శిక్షణ శిబిరం లో ఫుట్ బాల్, వాలి బాల్, అథ్లెటిక్, బాస్కెట్ బాల్, ఆర్చరీ, బాక్సింగ్, కరాటే లకు శిక్షకుల చేత శిక్షణ ఇప్పించ బడునని తెలిపారు. ఈ కార్యక్రమంలో చీఫ్ కొఆర్డినేటర్ %ఒ% డీజీఎం పర్సనల్ కిరణ్ బాబు, నాయకులు అరెల్లి పోశం, సీనియర్ పిఓ హనుమంతరావు, మహేష్, స్పోర్ట్స్ సూపర్ వైజర్, హెచ్ రమేష్, కొ ఆర్డినేటర్ బి. సంతోష్ రెడ్డి, కోచ్ లు షాభాన, సంపత్, శ్రీనివాస్, మొండయ్య, తిరుపతి, అనిల్ పాల్గొన్నారు.

# మా పల్లెను బొందల గడ్డచేశారు

- ప్రభుత్వ అధికారులు పట్టించు కోరు
- అయోమయంలో పల్లె ప్రజలు





**అక్షర వేదం/మందమర్రి:** మంచిర్యాల జిల్లా మందమర్రి మండలం వెంకటాపూర్ (గుడిపల్లి) గ్రామపంచాయతీ పరిధిలో దాదాపు 200 మీటర్లు మురికి కాలువ నిర్మాణం చేపట్టిన విషయం అందరికీ విదితమే, ఈ కాంట్రాక్ట్ కు సంబంధించిన బిల్లులు కూడా మందమర్రి మండల అధికారులు ముట్ట చెప్పారు .ఇంతవరకు బాగానే ఉంది. ప్రస్తుతం ఆ పల్లె సందర్శించడానికి వెళ్లిన వాస్తవం ప్రతినిధితో.. గుడిపల్లి ,వెంకటాపూర్ వాస్తవ్యులు, ఈ కాంట్రాక్టర్ అదేవిధంగా కాంటాక్ట్ పనుల అవకతకలపై వారి ఆవేదన విన్నవించారు . ఈ కాల్వ నిర్మాణం చేపట్టిన కాంట్రాక్టర్ నాణ్యతలేని మట్టి కలిసిన ఇసుకను వాడుతూ.. ఈ కాలువ నిర్మాణం చేపట్టాడు .నిర్మాణం పూర్తయిన తర్వాత కనీసం నీటి చుక్క కూడా ఒక్కనాడు పట్టించక ,ప్రస్తుతం ఆ కట్టడం నెర్రెలు వారి పగుళ్లు తేలింది. జెసి బి తో కాల్వతీయడం వల్ల, ఇండ్ల ముందు పెద్ద పెద్ద బొందలు ఏర్పడి అంద హీనంగా మారి ,ఇళ్లలోకి వెళ్లడానికి వీలు లేకుండా.. ఉండడం వల్ల చాలామంది ఈ కాలువలో పడి ప్రాణాపాయ స్థితికి వెళ్తున్నారు. ఇందులో పడిపోయి ,కొందరికి కాళ్లు, రెక్కలు విరుగుతున్నాయి కూడా.. ఈ విపరీత తవ్వకాల వల్ల, మిషన్ భగీరథ పైపులైన్లు ఎక్కడికక్కడ పగిలిపోయి ఆ నీరు దారి మొత్తం నిండుతుంది ఇళ్లల్లోకి నీళ్లు రావడం లేదు ,కొత్త మిషన్ భగీరథ కనెక్షన్ ఇవ్వడం లేదు ,ఇలా చెప్పు కుంటే. పోతే ..ఒకటా- రెండా ..ఇలా ఎన్నో సమస్యలతో సతమతమవుతున్నారు .ఆ పల్లె ప్రజలు వీరి ఆవేదనను ఇప్పటికైనా ..జిల్లా, మండల ప్రభుత్వ అధికారులు అదే విధంగా ..స్థానిక ఎమ్మెల్యే పట్టించుకుని . వీరి సమస్యకు పరిష్కార మార్గాన్ని చూపాలని కోరారు.లేనిపక్షంలో పెద్ద ఎత్తున మందమర్రి మండల అభివృద్ధి కార్యాలయం ముందు ధర్నా చేయడానికి సిద్ధపడుతున్నామన్నారు.

# వీరబ్రహ్మేంద్రస్వామిని దర్శించుకున్న బిఎస్ సిపి జిల్లా అధ్యక్షులు శీలం శ్రీనివాస్





**అక్షరవేదం/రామగుండం: ఏప్రిల్ 30:** గోదావరిఖని పట్టణంలో జరుగుతున్న భజనసప్తాహ మహొత్సవాలలో బాగంగ బుధవారం పెద్దపల్లి జిల్లా భారతీయ స్వదేశీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శీలం శ్రీనివాస్ ముదిరాజ్ శ్రీ కాశీ శివలింగ సహిత శ్రీ జగద్గురు శ్రీ మద్విరాట్ శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి నిత్యానంద దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. 332వ ఆరాధనా-గురుపూజా, భజనసప్తాహ మహొత్సవాలు నగరంలో వారం రోజుల పాటు ద్వాదశాక్షరీ మహా మంత్ర యజ్ఞం, నక్షత్రహారతి తీర్థ, ప్రసాదాలు, అన్న ప్రసాధ వితరణ ఉంటుందని తెలిపారు. నగరంలో భక్తి భావం శోభిల్లుతుందని శ్రీనివాస్ పేర్కొన్నారు. వారితో దేవాలయ ట్రస్ట్ చైర్మన్ మామిడిపల్లి భాస్కర్, ప్రధాన కార్యదర్శి కజాంపురం ప్రభాకర్, ఉత్సవ కమిటీ కన్వీర్ మామిడిపల్లి శ్రీధర్, కజాంపురం సుధాకర్, విద్యాసాగర్, పాంచాల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# చలివేంద్రం ప్రారంభించిన బీసీ సంఘం జిల్లాఅధ్యక్షుడు



**అక్షర వేదం/సుల్తానాబాద్:** పెద్ద పల్లి జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి మనోజ్ గౌడ్ సుల్తానాబాద్ మండలము కనుకుల గ్రామం తోగరాయ్యి క్రాస్ రోడ్ లో రెండు చలివెంద్రాలు ప్రారంభించడం జరిగింది. ఎండల వేడి పెరిగిన క్రమంలో ప్రజలకు దారి ప్రయాణికులకు కొంత ఉపశమనం కోసం చలివేంద్రలు ప్రారంభించడం జరిగిందని, తాళ్ళపల్లి ఆగయ్య ఫౌండేషన్ సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతూనే ఉంటాయి అనీ అపద ఉన్నచోట తాళ్ళపల్లి మనోజ్ గౌడ్ తప్పకుండా విద్య ,ఉపాధి,వైద్య, క్రీడా పరమైన అవసరాలకు తప్పకుండా ముందు ఉంటామని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ రైతు బంధు జిల్లా అధ్యక్షులు పాల రామారావు, వాసు అయ్యగారు,రామచంద్ర రెడ్డి, కర్రే కుమార్, కె తిరుపతి రెడ్డి, కుమార్ బాబు, మైలారం నారాయణ, ఇల్లందుల శ్రీనివాస్, డాక్టర్ శ్రీనివాస్, కోట కుమార్ రెడ్డి, బోగ సాయి, సతీష్, కోతిరెడ్డి రాంరెడ్డి, ప్రజలు పాల్గొన్నారు.


# దేశానికి దిక్సూచి నాడు బెంగాల్... నేడు తెలంగాణే

- కుల గణనకు కేంద్ర అంగీకారం పట్ల మంత్రి కొండా సురేఖ హర్షం - సామాజిక న్యాయం కాంగ్రెస్ వల్లే సాధ్యమన్న వ్యాఖ్యలు




**అక్షర వేదం/హనుమకొండ :** నాడు దేశానికి దిక్సూచి బెంగాల్ అయితే... నేడు తెలంగాణే" అని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. కుల గణనపై కేంద్రం అంగీకారం తెలపడాన్ని తెలంగాణ ప్రభుత్వ విజయంగా అభివర్ణించారు. తెలంగాణ ప్రభుత్వ ఒత్తిడితోనే కేంద్రం ఈ నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఇది రాహుల్ గాంధీ ఆశయాల విజయమేనని, తమ నాయకత్వంలోని ప్రభుత్వం చేపట్టిన కుల గణన దేశాన్ని మారుస్తుందని ఆమె తెలిపారు. "ఒక బీసీ బిడ్డగా, బీసీ మంత్రిగా ఈ విజయంపై ఎంతో గర్వంగా ఉంది," అని ఆమె అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేసిన కుల గణన ఆధారంగా బీసీలకు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో 42% రిజర్వేషన్లు కల్పించామని గుర్తుచేశారు. రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రలో దేశవ్యాప్తంగా కుల గణన డిమాండ్ చేసిన విషయాన్ని కూడా ఆమె ప్రస్తావించారు. ఈ నిర్ణయం సామాజిక న్యాయం సాధించేందుకు దారి తీయనున్నదని, కుల రుగ్మతలు తొలగిపోతాయని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు.

# అశోక్ నగర్ విద్యార్థి స్టేట్ ర్యాంక్



**అక్షర వేదం/ఖానాపూర్, ఏప్రిల్ 30:** ఖానాపురం మండలంలో అశోక్ నగర్ గ్రామానికి చెందిన ముదంగుల ఆశ్రీత్ రాజు 30 తారీకు వెలువడిన ఎస్ఎస్సి పరీక్షలో 600/ గాను 572 మార్కులు సాధించారు. తన చదువుతున్న పాఠశాలకు మరియు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకొచ్చారని రోజుకు 8 గంటలు చదివి స్కూల్ టాపర్ గా నిలిచాడని ఉపాధ్యాయులు మరియు పాఠశాల మేనేజ్మెంట్, తల్లిదండ్రులు ఆ విద్యార్థిని మెచ్చుకొని శుభాకాంక్షలు తెలిపి . మునముందు ఇంకా బాగా చదివి తల్లిదండ్రులకు ఉపాధ్యా యులకు మంచి పేరు తేవాలని కోరారు. అనంతరం అశ్మక ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. అలాగే గ్రామంలో ఉన్న పలువురు ఆ విద్యార్థికి శుభాకాంక్షలు తెలియజేసారు. వారి తల్లిదండ్రులు వాళ్ళ సంతోషాన్ని పిసిడబ్ల్యూ న్యూస్ పేపర్ విలేకరి కు తెలియజేశారు.

# బాల్య వివాహాల నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత

**● అవగాహన కార్యక్రమంలో**

**జిల్లా సంక్షేమ అధికారి జె. జయంతి**



**అక్షర వేదం/హనుమకొండ ఏప్రిల్ 30:** బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషిచేయాలని జిల్లా సంక్షేమ అధికారి జె జయంతి అన్నారు, బుధవారం రోజున అక్షయ తృతీయ సందర్భంగా బాల్య వివాహాల నిర్మూలన కోసం ప్రసిద్ధ వేయి స్థంభాల దేవాలయంలో షేర్ స్వచ్ఛంద సంస్థ, జిల్లా బాలల పరిరక్షణ విభాగం, చైల్డ్ హెల్ప్ లైన్ సమన్వయంతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా జిల్లా సంక్షేమ అధికారి జయంతి పాల్గొని మాట్లాడుతూ ముక్కు పచ్చలారని ఆడపిల్లలకు మూడు ముళ్ళతో భవిష్యత్ నాశనం చేయవద్దని, చదువు, క్రీడలు, సాంస్కృతిక రంగాలలో వారు రాణించుటకు కృషి చేయాలని, అందుకు తగినట్లుగా ప్రభుత్వం కస్తూర్బా గాంధి బాలికా విద్యాలయాలు, సంక్షేమ గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేసాయని వారు ఏ రంగమైతే కోరుకుంటారో ఆ రంగంలో అభివృద్ధి చెందుటకు తల్లి తండ్రులు కృషి చేయాలని పిలుపునిచ్చారు.పద్దెనిమిది సంవత్సరాల లోపు బాలికలకు వివాహం చేయడం బాల్య వివాహ నిరోధక చట్టం 2006 ప్రకారం నేరమని, అందుకు సహకరించిన వారు చట్టం ప్రకారం శిక్షార్హులని అన్నారు.రాష్ట్ర అర్చక సమాఖ్య అధ్యక్షుడు, వేయి స్థంభాల దేవాలయం ప్రధాన అర్చకుడు గంగు ఉపేంద్రశర్మ మాట్లాడుతూ బాల్య వివాహాల నిర్మూలన కోసం అర్చక సమాఖ్యతో పాటు పురోహితులు అనేక విధాలుగా అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని, గ్రామీణ ప్రాంతాలలోని పురోహితులు సైతం సహరిస్తున్నారని అయితే వయస్సు ధృవీకరణకు చాలా మంది ఆధారు కార్డు తీసుకువస్తే నిరాకరించి, పుట్టిన తేది సర్టిఫికెట్ మాత్రం సంబంధిత జనన, మరణ అధికారి, లేదా సంబంధిత పాఠశాల హెడ్ మాస్టర్ ఇచ్చిన వాటిని మాత్రమే పరిగణలోకి తీసుకొని వివాహాలు చేయాలని, ఆ దిశలో కృషి చేయుటకు దేవాదాయ శాఖ దృష్టికి తీసుకువెళ్తానని, అక్షయ తృతీయ సందర్భంగా పెళ్ళిళ్ళు పెద్ద మొత్తంలో జరిగే అవకాశం ఉన్నందున ఇలాంటి అవగాహన కార్యక్రమం ద్వారా కొంతవరకైనా మార్పు వస్తుందని తెలిపారు.షేర్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి బి జ్ఞానేశ్వరి మాట్లాడుతూ హనుమకొండ జిల్లాలోని అన్ని మండలాల్లో అవగాహన సదస్సులు నిర్వహించామని పురోహితులు, పాస్టర్లు, ఖాజిలు మత పెద్దలతో కలిసి బాల్య వివాహాల నిర్మూలన కోసం కృషి చేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో హనుమకొండ సిడిపీవో ఎం విశ్వజ, జిల్లా బాలల పరిరక్షణ ఇంచార్జి అధికారి ఎస్ ప్రవీణ్ కుమార్, చైల్డ్ హెల్ప్ లైన్ కౌన్సిలర్ కె రజిత, షేర్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు బి జమున, ఈ చామంతి, బి జగన్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులను ఘనంగా సత్కరించిన సిపి అంబర్ కిషోర్ ఝా



**అక్షర వేదం/రామగుండం కమిషనరేట్ ఏప్రిల్ 30:** కమిషనరేట్‌లో సుధీర్ఘకాలంగా విధులు నిర్వహించి నేడు ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా బుధవారం ఘనంగా సత్కరించారు. పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో ఏర్పాటు చేసిన కార్యక్రమములో పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారులు ఇన్స్పెక్టర్ డి. కమలాకర్, ఏఆర్ఎస్ఐ ఎం. నర్సయ్య, సీనియర్ అసిస్టెంట్ ఎస్ సుందర్ రావు లను పోలీస్ కమిషనర్ పూలమాలలతో ఘనంగా సత్కరించడంతో పాటు, వారికి జ్ఞాపికలను అందజేసారు. ఈ సందర్బంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.... తమ కుటుంబ క్షేమం కన్నా సమాజం క్షేమం కోసం నిరంతరం విధులు నిర్వహించేది పోలీసులు మాత్రమేనని, ప్రస్తుతం ఉద్యోగవిరమణ చేస్తున్న పోలీస్ అధికారులు వారి విధి నిర్వహణ సమయంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కోవడంతో పాటు, కొన్ని సమయాల్లో శాంతి భద్రతల పరిరక్షణ కోసం ప్రాణాలను సైతం లెక్క చేయకుండా విధులు నిర్వహించి వీరు రేపటి తరం పోలీసులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తారని ఉద్యోగవిరమణ చేసిన పోలీసు అధికారులు తమ ఆరోగ్యం కోసం నిరంతరం యోగ లేదా వ్యాయామాన్ని కొనసాగించడంతో పాటు, వారి కుటుంబ సభ్యులతో సమయాన్ని కేటాయించాలని సుఖ సంతోషాలతో, ఆనందంగా జీవితం గడపాలని పోలీస్ కమిషనర్ తెలియజేసారు. మంచిర్యాల డీసీపీ భాస్కర్ ఐపిఎస్., పెద్దపల్లి డీసీపీ కర్ణాకర్, అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు, ఏఓ శ్రీనివాస్, రామగుండం పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్ల కుంట పోచలింగం తో పాటు పదవీవిరమణ పొందిన పోలీస్ అధికారుల కుటుంబ సభ్యులు వారి బంధుమిత్రులు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# పదవ తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల హవా













**అక్షర వేదం/మంథని:ఏప్రిల్30:** బుధవారం రోజున వెలువడిన పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో మంథని మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులు.బాయ్స్ హై స్కూల్ సూతరి సాత్విక్ రాజ్ 562/600.బేర ఆదిత్య తేజ్ 561/600.గర్ల్స్ హై స్కూల్ అవదానుల సంజన 561/600. ఎగ్లాస్పూర్ హై స్కూల్ లక్ష్మీ ప్రసన్న 544/600 ఇందు 530/600 B. అక్షయ 509/600 స్నేహ 521/600గుంజపగుడు హై స్కూల్ రిషిత 530/600 రవికుమార్ 528/600 కన్నాల హై స్కూల్ చరణ్ తేజ 520/600 జడ్పీహెచ్ఎస్ అరెంద హై స్కూల్ బండారి సిరి 510/600 జనగాం రామ్ చరణ్ 503/600 మార్కులు సాధించారు.ఈ విజయం పట్ల తల్లిదండ్రులు,పాఠశాల సిబ్బంది వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు

# బాల్య వివాహ నిర్మూలనకు ర్యాలీ నిర్వహించిన జిల్లా బాలల పరిరక్షణ విభాగం

**అక్షర వేదం/మహబూబాబాద్ జిల్లా ఏప్రిల్ 30:** మహబూబాబాద్ పట్టణ కేంద్రంలో అక్షయ తృతీయ ను పురస్కరించుకొని జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో మండల రెవెన్యూ అధికారి కార్యాలయం నుండి జిల్లా కోర్టు వరకు బాల్య వివాహ నిరోధక చట్టంపై ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ డాక్టర్ నాగమణి మాట్లాడుతూ జిల్లాలో ఎక్కువగా గిరిజన ప్రజలు బాల్యవివాహాలు చేస్తున్నారని బాల్యవివాహాలు నిలుపుదల చేయడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని అదేవిధంగా బాల్య వివాహాలు జరిపిన వారిపై, జరిపించిన పురోహితుడు, టెంట్ హౌస్, కెమెరామెన్, హాజరైన బంధువులపై చట్ట రీత్యా చర్య తీసుకుంటామని తెలియజేశారు. అనంతరం కోర్టు వద్ద బాల్య వివాహా నిరోధానికి కృషి చేయటానికి ప్రతిజ్ఞ చేయటం జరిగింది. కమిటీ సభ్యుడు డాక్టర్ పరికిపండ్ల అశోక్ ,డాక్టర్ డేవిడ్, బాలల సంరక్షణ అధికారులు బోలాగాని నరేష్, వీరన్న ,కౌన్సిలర్ రమేష్ సోషల్ వర్కర్ వెంకన్న, చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ వెంకటేష్, ప్రభు సరోజ, సాయి,డిస్టిక్ ఉమెన్ హబ్ జిల్లా కోఆర్డినేటర్ మహేశ్వరి, అరుణ సంధ్య ,షేర్ స్వచ్ఛంద సంస్థ కోఆర్డినేటర్ వసుంధర మండల కోఆర్డినేటర్ హిమబిందు, అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.




## మహాత్మ శ్రీ బసవేశ్వర జయంతి వేడుకలు



**అక్షర వేదం/మహబూబాబాద్ జిల్లా ఏప్రిల్ 30:** బుధవారం మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వ ర్యంలో అధికారికంగా నిర్వహించిన మహాత్మ శ్రీ బసవేశ్వర జయంతి వేడుకలు.ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళిఅర్పించిన,జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్,అదనపు కలెక్టర్ స్థానిక (సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో బీసీ వెల్ఫేర్ అధికారి నరసింహస్వామి, ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీనివాసరావు, మైనార్టీ సంక్షేమ అధికారి శ్రీనివాస్, జిఎం ఇండస్ట్రీస్ శ్రీమన్నారాయణ రెడ్డి, డిహెచ్ఓ మరియాన్న, మత్స్యశాఖ జిల్లా అధికారి వీరన్న, డిడి గ్రౌండ్ వాటర్ సురేష్ వేముల, డిపిఆర్ఓ పసునూరి రాజేంద్రప్రసాద్, పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మార్కెట్ చైర్మన్ రావులహరీష్ రెడ్డి

**- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భక్కీ అశోక్**



**అక్షర వేదం/నెక్కొండ ఏప్రిల్ 30:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం పెద్దకొర్పోల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బొడ్డుపల్లి యాదగిరి తండ్రి బొడ్డుపల్లి లచ్చయ్య మృతి చెందగా మృతదేహంపై పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి , నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్ , నెక్కొండ పట్టణ అధ్యక్షులు హరిప్రసాద్, ఆవుల శ్రీను, ఈదునూరి సాయికృష్ణ, నెక్కొండ మండల కిసాన్ సెల్ అధ్యక్షులు గై లక్ష్మణ్, పెద్దకోర్పోల్ గ్రామ పార్టీ అధ్యక్షులు భీమన్న మరియు పెద్దకోర్పోల్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బహుపేట గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



**అక్షర వేదం/ఏప్రిల్ 30,యాదాద్రి భువనగిరి జిల్లా:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం బాహుపేట గ్రామంలో రెండు సిసి రోడ్లను ప్రారంభించి, ఎస్సీ కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య శంకుస్థాపన చేశారు.ఆ తర్వాత జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అనే నినాదంతో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు ర్యాలీ నిర్వహించారు. భారత రాజ్యాంగం, బాపు ,అంబెడ్కర్ చిత్రపటాలను చేతిలో పట్టుకొని ప్రజలకు వారి విలువలను తెలియజేశారు. మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రీమియర్ ఎక్స్ ప్లోజీవ్ కంపెనీలో శ్రమ దోపిడీ



**అక్షర వేదం/ఏప్రిల్ 30,యాదాద్రి భువనగిరి జిల్లా:** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం కాటేపల్లి గ్రామ పరిధిలోని ప్రీమియర్ ఎక్స్ ప్లోజీవ్ కంపెనీలో శ్రమ దోపిడీకి పాల్పడుతున్న కంపెనీ యాజమాన్యం. కంపెనీ మొత్తంలో 300 మంది కార్మికులు పనిచేస్తుంటారు .అందులో 250 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులు ఉన్నారు. వారి జీతం రోజు వారిగా 350 నుండి 500 వరకు చెల్లిస్తున్నారు . అంత్యంత ప్రమాదకరమైన ఈ కంపెనీలో చిన్న మొత్తంలో జీతాలు ఇస్తూ కార్మికుల రక్తం తాగుతున్నారు. మేనేజర్లు ప్రమోషన్ లకు కక్కుర్తి పడి పని భారం పెంచి కార్మికులను ఒత్తిడులకు గురి చెస్తున్నారు.దీని పర్యవసానంగా భద్రత పరమైన ప్రమాణాలు పాటించకుండా కార్మికుల చావుకు కారణం అవుతున్నారు.మంగళవారం రోజున జరిగిన పేలుడు సంఘటనలో అదే బ్లాక్ లో రెండు టన్నుల ఎక్స్ ప్లోజీవ్ ఉంది అది ప్రమాదానికి గురైతే చుట్టూ ఉన్న ప్రాంతాలు నామరూపాలు లేకుండా మారేవి.ఎటు చూసినా నిర్లక్ష్యం కార్మికుల నిలువు దోపిడి ,కార్మికుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న కంపెనీ యాజమాన్యంపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలి.చనిపోయిన వారి కుటుంబాలకు నష్ట పరిహారం చెల్లించాలి.ఇలాంటివి భవిష్యత్తులో పునరావృతం కాకుండా భద్రత చర్యలు చేపట్టాలి. అలా జరగని పక్షాన పెద్ద ఎత్తున ఉద్యమం చేయక తప్పదు అని సామాజిక కార్యకర్త మహ్మద్ అహ్మద్ తెలియ జేస్తున్నాము అని పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.

# జైలర్-2లో రజనీతో బాలయ్య

## - కోలీవుడ్‌లో తాజా చర్చ



రజనీకాంత్ జైలర్ సినిమాలో అనేకమంది స్టార్ నటులు తారసపడ తారు. మోహన్ లాల్ వంటి దిగ్గజ నటులు ఇందులో కనిపిస్తారు. ఇప్పుడు జైలర్-2 తెరకెక్కుతోంది. ఈ సినిమాలో బాలకృష్ణ కూడా నటించబోతున్నారన్న వార్త బాలయ్య అభిమానుల్లో జోష్ నింపింది. రజనీకాంత్ ,బాలకృష్ణ కలిసి తెరపై సందడి చేయబోతున్నారని కోలీవుడ్ వర్గాలు అంటున్నాయి. నెల్సన్ దిలీప్ కుమార్ దర్శకత్వంలో రజనీకాంత్ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం 'జైలర్2' మూవీ షూటింగ్ ఇటీవలే ప్రారంభమైంది. ఇందులో ఓ కీలక పాత్ర కోసం నందమూరి బాలకృష్ణను చిత్ర బృందం సంప్రదించిందట. అందుకు ఆయన సుముఖత వ్యక్తం చేసినట్లు- తమిళ చిత్ర వర్గాలు పేర్కొంటున్నాయి. అయితే, దీనిపై చిత్ర బృందం నుంచి ఎలాంటి అధికారిక ప్రకటనా వెలువడలేదు. రజనీ-నెల్సన్ కాంబినేషన్‌లో వచ్చిన యాక్షన్ కామెడీ ఫిల్మ్ 'జైలర్' బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకున్న సంగతి తెలిసిందే. నెల్సన్ టేకింగ్, ఎలివేషన్స్‌కు తోడు రజనీకాంత్ స్టైలిష్ నటన సినిమాకు అదనపు బలాన్ని ఇచ్చింది. ఆ మూవీ కొనసాగింపుగా 'జైలర్2' రూపొందుతోంది. తొలి భాగంలో శివరాజ్‌కుమార్, మోహన్‌లాల్, జాకీష్రాఫ్ వంటి నటీనటులు సినిమాను మలుపుతిప్పే అతిథి పాత్రల్లో మెరిశారు. ఇప్పుడు అలాంటి పాత్రనే బాలకృష్ణ పోషించబోతున్నారని టాక్. జైలర్'లోనూ బాలకృష్ణను తీసుకుందామని తాను అనుకున్నట్లు నెల్సన్ ఓ సందర్భంలో చెప్పారు. అయితే, బాలకృష్ణకు ఉన్న ఇమేజ్‌ను దృష్టిలో పెట్టుకుని ఆ పాత్రను తీర్చిదిద్దలేకపోవడంతో ముందుకు వెళ్లలేదని అన్నారు. ఇప్పుడు నెల్సన్ ఆ పని పూర్తి చేసినట్లు తెలుస్తోంది.

# రజనీ సార్ ..సలహాలు పాటిస్తున్నా...

## ● విక్టరీ వెంకటేశ్ ఆసక్తికర వ్యాఖ్య

విక్టరీ వెంకటేశ్ ఇప్పుడు ఫుల్ స్వింగ్ లో ఉన్నాడు. మొన్ననే సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో మంచి హిట్ కొట్టాడు. దాని తర్వాత త్రివిక్రమ్ తో సినిమా చేస్తారనే ప్రచారం ఉంది. అయితే తాజాగా ఆయన ఓ ఇంటర్వ్యూలో పాల్గొని ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. నేను మొదటి నుంచి ఆధ్యాత్మికతను ఎక్కువగా పాటిస్తాను. తమిళ స్టార్ హీరో రజినీకాంత్ కూడా ఇలాగే ఆధ్యాత్మికతను ఎక్కువగా పాటిస్తుంటారు. నేను సినిమాల్లోకి వచ్చిన మొదట్లో రజినీకాంత్ తో ఎక్కువగా మాట్లాడేవాడిని. ఆయన మా నాన్న గారితో కూడా సినిమాలు చేశారు. నేను ఇండస్ట్రీలోకి వచ్చిన కొత్తలో ఆయన నాకు ఒక మాట చెప్పారు. సినిమా రిలీజ్ టైమ్ లో మన పోస్టర్లు కట్టారా.. కటౌట్లు- పెట్టారా అనేవి ఆలోచించొద్దు. మన ముఖం పోస్టర్లలో సరిగ్గా కనిపిస్తుందా అనేది కూడా పట్టించుకోవద్దు. మంచి సినిమాలు చేయు. అవే



నిన్ను జనాల్లోకి తీసుకెళ్తాయని చెప్పారు. అందుకే నేను అప్పటి నుంచి పబ్లిసిటీ- గురించి పెద్దగా పట్టించుకోను. ఈ పోస్టర్లు, కటౌట్ల జోలికి వెళ్లను. కేవలం మంచి సినిమాలు చేయాలని మాత్రమే ఆలోచిస్తుంటాను. అదే నన్ను సక్సెస్ చేసిందని అనుకుంటున్నాను' అంటూ చెప్పుకొచ్చారు వెంకటేశ్. ఆయన చేసిన ఈ కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

# నిర్మాతగా వైవిధ్యమైన కథలు ఎంచుకుంటా..

## ● శుభం సినిమాతో నిర్మాతగా మారిన సమంత



నటిగా వైవిధ్యమైన పాత్రలతో అలరించిన సమంత నిర్మాతగానూ తొలి అడుగు వేసేందుకు సిద్ధమైంది. తన సొంత నిర్మాణ సంస్థ ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్ పతాకంపై నిర్మించిన తొలి సినిమా 'శుభం' మే 9న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. ఒకే రకమైన చిత్రాలకు పరిమితం కావాలని నేను అనుకోవడం లేదు. ఎన్నో కథలు వినడానికి సిద్ధంగా ఉన్నాను. ఒక మహిళగా నాకు ఎలాంటి చిత్రాలు నచ్చుతాయో అలాంటి వాటిని నిర్మించాలని భావిస్తున్నా. రొటీ-న్‌కు భిన్నమైన కథలను రూపొందిస్తానని తెలిపారు. 'శుభం' సినిమా కచ్చితంగా ప్రేక్షకుల ఆదరణ సొంతం చేసుకుంటుందని నమ్మకం ఉందన్నారు. సినిమా బండి' ఫేమ్ ప్రవీణ్ కండ్రేగుల 'శుభం'ని తెరకెక్కించారు. హర్షిత్ రెడ్డి, గవిరెడ్డి శ్రీనివాస్, చరణ్ పేరి, శ్రియ కొంతం, శ్రావణి లక్ష్మి తదితరులు ప్రధాన పాత్రలు పోషించారు. వినోదం నిండిన హారర్ థ్రిల్లర్‌గా ముస్తాబైనట్లు ట్రైలర్ ఆధారంగా అర్థమవుతోంది. ఓ ఊర్లోని మహిళలంతా ఒక సీరియల్ చూస్తూ దెయ్యం పట్టినట్లు-గా ప్రవర్తించడం.. వాళ్ల బారి నుంచి ప్రాణాలు కాపాడుకునేందుకు ఆ ఊర్లోని మగవాళ్లంతా అష్టకష్టాలు పడటం.. ఆఖర్లో సమంత మాతాజీగా ప్రత్యేక పాత్రలో కనిపించడం -ట్రైలర్‌లో ఆకర్షణగా నిలిచాయి. అయితే నటిగా కంటే నిర్మాతగానే ఎక్కువ విషయాలు నేర్చుకున్నట్లు తెలిపారు. రిస్క్ తీసుకుంటేనే జీవితంలో ముందుకు సాగుతామన్నారు. రిస్క్ తీసుకోకుండా అభివృద్ధిని ఆశించలేం. నాకు సవాళ్లను ఎదుర్కోవడం ఇష్టం. ఎన్నోసార్లు రిస్క్ తీసుకున్నాను. 15 సంవత్సరాల నా కెరీర్‌లో కథల గురించి తెలుసుకున్నాను. ఆ అనుభవంతోనే నిర్మాతగా మారాను. నాకు మంచి టీమ్ దొరికింది. సినిమాలో భాగమైనప్పుడు నటిగా కంటే నిర్మాతగా ఎక్కువ బాధ్యతలు ఉంటాయని అర్థమైంది. ఎన్నో విషయాలను పరిశీలించాలి. నేను ఈ సినిమా షూటింగ్ సమయంలో ప్రొడ్యూసర్‌గా ఎన్నో విషయాల గురించి సమగ్రంగా తెలుసుకున్నాను. ఇంకా తెలుసు కోవాల్సిన అంశాలు ఎన్నో ఉన్నాయని భావిస్తున్నట్లు చెప్పారు.





# భారీ బడ్జెట్ చిత్రాలతో లాభం లేదు

## ● గతానుభవాలతో అడుగేస్తున్న మోహన్ లాల్

భారీ బడ్జెట్ అండ్ ప్రయోగాత్మక చిత్రాలు చేసి దెబ్బతిన్నాడు మోహన్ లాల్. మాల్కోటై వాలిబన్, దర్శకత్వం వహించిన బర్రోజ్ సినిమాలు బాక్సాఫీస్ దగ్గర ఘోర పరాజయం పాలయ్యాయి. బర్రోజ్ ఒక్కటే వంద కోట్లకు పైగా నష్టాన్ని తెచ్చిపెట్టింది. రూ. 150 కోట్ల పెట్టి బొమ్మ తీస్తే రూ. 20 కోట్లను కూడా రాబట్టుకోలేకపోయింది. ఈ రెండు ఫ్లాపులతో కాస్తంత తడబడిన మాలీవుడ్ స్టార్ హీరోను మళ్లీ ట్రాక్ ఎక్కించింది లూసిఫర్ 2 ఎంపురన్.మార్చి 27న రిలీజైన ఎంపురన్ ఓవరాల్‌గా రూ. 260 కోట్లకు పైగా కలెక్ట్ చేసి మాలీవుడ్ చరిత్రలోనే హయ్యెస్ట్ గ్రాసర్ గా సరికొత్త రికార్డును సృష్టించింది. ఇప్పుడు లేటెస్ట్‌గా నెల రోజుల గ్యాప్‌లోనే వచ్చిన తుడరుమ్ కూడా హిట్ కొట్టేసింది. 15 ఏళ్ల తర్వాత లాలట్టన్‌తో జోడీ కట్టింది సీనియర్ బ్యూటీ- శోభన. దృశ్యం తరహాలోనే ఇది కూడా ఫ్యామిలీ అండ్ రివేంజ్ డ్రామాగా తీసుకువచ్చాడు డైరెక్టర్ తరుణ్ మూర్తి. ఏప్రిల్ 25న రిలీజైన తుడరుమ్ దూసుకెళుతోంది. ఇప్పుడు వంద కోట్ల క్లబ్‌లోకి జాయిన్ అవుతోంది. ఎంపురన్, తుడరుమ్ హిట్లతో మాల్కో-టై వాలిబన్, బర్రోజ్ లెక్కలు సరిచేసినట్లయ్యింది మోహన్ లాల్. ప్రయోగాల కంటే సింపుల్ ఫ్యామిలీ మ్యాన్ గెటప్‌లోనే కోట్లు కొల్లగొడుతున్నాడు. అందులోనూ తక్కువ బడ్జెట్ చిత్రాలే కాసుల వర్షం కురిపిస్తున్నాయి. లూసిఫర్ 2 సుమారు రూ. 150 కోట్లు ఖర్చుపెట్టగా తెచ్చింది రూ. 260 కోట్లే. కానీ తుడరుమ్ పై రూ.30 కోట్లలోపే బడ్జెట్ కేటాయించగా రూ. 100 క్లబ్‌లోకి చేరింది. ఈ లెక్కన చూస్తే తుడరుమ్ మెరుగైన లాభాల్ని చూసింది. ఇక తెలుగులో కూడా బ్రేక్ ఇవెన్ అయింది.



# ప్రాధాన్యం ఉన్న పాత్రల కోసం చూస్తున్న నివేదా

కథలో తన ప్రాధాన్యత ఉంటేనే సినిమా చేస్తోంది మలయాళ కుట్టీ నివేదా థామస్. తెలుగులో చేసినవీ తక్కువ సినిమాలే అయినా గుర్తించిపోయే రోల్స్ చేసింది. నాని జెంటిల్ మెన్‌తో కెరీర్ స్టార్ట్ చేసిన నివేదా నిన్నుకోరి, జై లవకుశతో హ్యాట్రిక్ హిట్ అందుకుని టాక్ ఆఫ్ ది టాలీవుడ్ అయ్యింది. గ్లామర్ పాత్రలకు నో చెబుతూ కథ నచ్చితేనే ప్రాజెక్ట్ యాక్సెప్ట్ చేస్తూ యునిక్ ఐడెంటిటీ-ని సొంతం చేసుకుంది. పవన్ కళ్యాణ్, జూనియర్ ఎన్టీఆర్, నాని లాంటి స్టార్లతో జోడీ కట్టింది నివేదా థామస్. కానీ శాకినీ డాకిని తర్వాత ఆచితూచి సినిమాలు చేస్తోంది. లాస్ట్ ఇయర్ 35 చిన్న కథ కాదు అంటూ ఓ సగటు మహిళ పాత్రలో మెస్మరైజ్ చేసేసిందీ బ్యూటీ. ఇద్దరు పిల్లలు తల్లిగా డీ గ్లామర్ పాత్రల్లో మెరిసింది. ఈ సినిమా వచ్చి దాదాపు 8 నెలలు కావొస్తున్నా కొత్త మూవీ ఎనౌన్స్ చేయలేదు. అయితే విజయ్ సేతుపతితో టాలీవుడ్ డైరెక్టర్ పూరీ జగన్నాథ్ ఓ మూవీని ఎ÷-లాన్ చేస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో హీరోయిన్ క్యారెక్టర్ కోసంఈ కేరళ కుట్టీ-ని తీసుకున్నారని వార్తలు వచ్చాయి. కానీ అదేం లేదని పూరి టీ-ం క్లారిటీ- ఇచ్చింది. సో ప్రస్తుతం నివేదా చేతిలో సినిమాలేవీ లేవనే చెప్పాలి. ఒకప్పుడు స్టార్ హీరోలతో సినిమాలు చేసి ఇప్పుడు ఒక్క సినిమా కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి. ఇదిలా ఉం-టె- 35 సినిమా కోసం బరువు పెరిగిన నివేదా ప్రస్తుతం బరువు తగ్గే పనిలో ఉంది అందుకే సినిమాలు చేయట్లేదు అనే టాక్ కూడా వినిపిస్తోంది.



# నాని హిట్ మూవీకి టిక్కెట్ల రేట్లు పెంపు

నేచురల్ స్టార్ నాని నటించిన హిట్-3 మే1 న గురువారం రిలీజ్ కాబోతోంది. శైలేష్ కొలను డైరెక్షన్ లో వస్తున్న మూడో సినిమా. ఇప్పటికే వచ్చిన రెండు పార్టులు మంచి హిట్ అయ్యాయి. అందుకే మూడో పార్టు మీద అంచనాలు పెరుగుతున్నాయి. పైగా ఎన్నడూ లేనంతగా ఇందులో వైలెంటిక్ పాత్రలో నటిస్తున్నాడు నాని. ఇప్పటికే వచ్చిన టీజర్, ట్రైలర్ అంచనాలను పెంచేశాయి. దీంతో మూవీ కోసం ఫ్యాన్స్ ఆతృతగా ఎదురు చూస్తున్నారు. ఈ మూవీ టికెట్ల రేట్లు పెంచిన తర్వాతనే అడ్వాన్స్ బుకింగ్స్ ఓపెన్ చేయాలని మూవీ టీమ్ ప్లాన్ చేస్తోంది. తాజాగా ఏపీ ప్రభుత్వం మూవీ టీమ్ కు గుడ్ న్యూస్ చెప్పింది. టికెట్ల రేట్లను పెంచుతూ జీవో విడుదల చేసింది. సింగిల్ స్క్రీన్లలో రూ.50, మల్టీప్లెక్స్ లలో రూ.75 వరకు పెంచుకునేందుకు పర్మిషన్ ఇచ్చింది. జీఎస్టీతో కలిపి ఈ ధరలను పెంచింది. మూవీ విడుదలైన తేదీ నుంచి వారం వరకు ఈ ధరలు ఉంటాయి. ఆ తర్వాత మామూలు ధరలకే టికెట్లు- అందుబాటు-లో ఉంటాయని ప్రభుత్వం స్పష్టం చేసింది. వాస్తవానికి జీవో నిన్ననే వస్తుందని అంతా అనుకున్నారు. కానీ అనుకోని కారణాలతో ఆలస్యం అయింది. ఇప్పుడు జీవో రావడంతో మూవీ అడ్వాన్స్ బుక్ మై షోలో ఓపెన్ అయ్యాయి. ఇందులో శ్రీనిధి శెట్టి హీరోయిన్ గా నటిస్తోంది. క్రైమ్ థ్రిల్లర్ నేపథ్యంలో దీన్ని తెరకెక్కించారు. ఇటు తెలంగాణలో మాత్రం టికెట్ల రేట్లు పెంచట్లేదు.





